తెలంగాణ జాతీయ దినపత్రిక

# ప్రజా మంటలు

సంపుటి : 4
సంచిక : 14
పేజీలు - 8
వెల- రూ 5 : 00
prajamantalu.com

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

గురువారం 01, జూన్ 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri


## జడ్జిలను సోషల్ మీడియాలో దూషిస్తే శిక్షే...

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,మే31(ప్రజా మంటలు):** ఇకపై సోషల్ మీడియా వేదికగా జడ్జిలను దూషిస్తే శిక్షలు తప్పవు. తమకు అనుకూలంగా తీర్పు రాకపోయినా.. లేకపోతే తమకు ఇష్టంలేని తీర్పు చెప్పారనో జడ్జిలను సోషల్ మీడియాల ద్వారా దూషిస్తే .. అలా చేసిన వారు శిక్షకు గురి కావల్సిందే. సామాజిక మాధ్యమాల ద్వారా న్యాయాధి కారులను దూషించిన వారిని శిక్షించడం సబబేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

మిగతా... 2లో

### ప్రతి ఒక్కరి హృదయాన్ని తడిమే

## జాయిన్ ఇండియా యాత్ర

- భారత్ జోడో యాత్రకు వెళ్లొద్దని ప్రజలకు బెదిరింపులు
- యాత్రను అడ్డుకునేందుకు కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల ప్రయోగం
- ప్రభుత్వం తనకు చాతనైన అన్ని ప్రయత్నాలను చేసింది
- భారత్ జోడో యాత్రను ఆపలేకపోయింది
- ప్రభుత్వ సంస్థల్ని ఉపయోగించి విఫలమయ్యారు
- నేను సామాన్యుడిని.. నేను ఎంపీని కాదు
- శాన్‌ఫ్రాన్సిస్కోలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు



**శాన్‌ఫ్రాన్సిస్కో,మే31(ప్రజా మంటలు) :** భారత్ జోడో యాత్రకు వెళ్లొద్దని ప్రజల్ని భారతీయ జనతా పార్టీ నేతలు బెదిరించారని, ప్రభుత్వం సైతం యాత్రను అడ్డుకునేందుకు కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలను ప్రయోగిం చిందని కాంగ్రెస్ పార్టీ కీలక నేత రాహుల్ గాంధీ అన్నారు. అయితే ప్రభుత్వం యాత్రను ఎంత అణచి వేయాలని చూస్తే, యాత్రకు అంత ఎక్కువ మంది ప్రజలు వచ్చారని, ఇది జాయన్ ఇండియా కార్యక్ర మమని ఆయన అన్నారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్.. మంగళవారం సాయంత్రం శాన్‌ఫ్రాన్సిస్కోలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రభుత్వం తనకు చాతనైన అన్ని ప్రయత్నాలను చేసింది. కానీ భారత్ జోడో యాత్రను ఆపలేకపోయింది. ప్రభుత్వ సంస్థల్ని ఉపయోగించి విఫలమయ్యారు. ప్రజల్ని అధికార పార్టీ నేతలు బెదిరించారు, కానీ ఫలితం దక్కలేదు. యాత్రపై వారి ప్రభావం ఏమాత్రం పని చేయలేదు. ఎందుకంటే అది ప్రతి ఒక్కరి హృదయాన్ని తడిమే జాయిన్ ఇండియా యాత్ర. ప్రజలతో మమేకమయ్యే ఒదుకు అవసరమైన అన్ని సాధనాలు బీజేపీ-ఆర్ఎస్ఎస్ నియంత్రణలో ఉన్నందున భారత్ జోడో యాత్ర ప్రారంభమైంది" అని రాహుల్ గాంధీ అన్నారు. "భారత్ జోడో యాత్ర ప్రజల భావనల్ని, మానవత్వాన్ని, గౌరవాన్ని మోసుకెళ్లింది. చరిత్రను అధ్యయనం చేస్తే గురునానక్ దేవ్, గురు బసవన్న, నారాయణ గురు

మిగతా... 2లో




### బ్రాహ్మణ సంక్షేమం కోసం

# ప్రభుత్వం కృషి చేస్తోంది

### బ్రాహ్మణ సోదరులకు సీఎం కేసీఆర్ వరాల జల్లు

### బ్రాహ్మణ పరిషత్‌కు ఏటా 100 కోట్లు : సీఎం కేసీఆర్

**హైదరాబాద్, (ప్రజా మంటలు) :** బ్రాహ్మణ పరిషత్ కు ఏటా వందకోట్లు కేటాయిస్తుందని తెలంగాణ రాష్ట్ర మంత్రి కే చంద్రశేఖర రావు ప్రకటించారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గోపన్ పల్లి వద్ద విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ సదనం ను తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల పార్లమెంటు సభ్యులు డాక్టర్ జి రంజిత్ రెడ్డి, శేర్ లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ, దేశంలోని వివిధ పీఠాధిపతులు, వేద పండితులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ బ్రాహ్మణ సోదరులకు సీఎం కేసీఆర్ వరాల జల్లు కురిపించారు. బ్రాహ్మణ సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.వేద, శాస్త్ర పండితుల గౌరవ వేతన భృతి రూ. 2500 నుండి రూ. 5000 కు పెంచుతుందన్నారు.

వేద, శాస్త్ర పండితుల గౌరవ భృతి పొందే అర్హత వయస్సు 75 ఏళ్ల నుండి 65 ఏళ్లకు తగ్గిస్తుందన్నారు. రాష్ట్రంలో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని మరో 2796 ఆలయాలకు ధూప దీప నైవేద్య పథకం వర్తింపు చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు.

ప్రస్తుతం ధూప దీప నైవేద్య పథకం కింద ఆలయాల నిర్వహణ కోసం అర్చకులకు అందించే నగదు సహాయం రూ. 6000 నుంచి రూ. 10000 పెంచుతున్నట్లు వెల్లడించారు .

వేద పాఠశాలల నిర్వహణ కోసం అందించే రూ. 2 లక్షల అన్యువల్ గ్రాంట్ గా ప్రతి ఏటా విడుదల ప్రభుత్వం చేస్తుందన్నారు.

ఐఐటీ, ఐఐఎం లో చదివే బ్రాహ్మణ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం వర్తింప చేస్తుందన్నారు.

అతి త్వరలోనే అనువంశిక అర్చకుల సమస్యలను ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతుందన్నారు.

సంస్కృత కవి, వ్యాఖ్యాత కొలచల మల్లినాథ సూరి పేరున రాష్ట్రంలోనే తొలి సంస్కృత విశ్వవిద్యాలయం మెదక్‌లో ఏర్పాటు చేస్తుందన్నారు.బ్రాహ్మణ సమాజం సంక్షేమం కోసం దేశంలోనే మెట్ట మొదటిసారి నిర్మించిన తెలంగాణ బ్రాహ్మణ సదనం ప్రారంభోత్సవం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు చేతులమీదుగా ఘనంగా జరిగింది. బ్రాహ్మణ సమాజ సంక్షేమాన్ని కాంక్షిస్తూ వారికోసం వొక కేంద్రం ఏర్పాటు కావడం దేశంలోనే ప్ర ప్రథమం.

మిగతా... 2లో

### 'నేను భాగ్..మిల్కా..

## భాగ్ గురించి విన్నాను

- ఈ భాగ్ మంత్రి భాగ్ ఏంటి?
- మీ దగ్గర ఆన్సర్ లేనప్పుడు ప్రెస్‌ని, పబ్లిక్‌ని ఎదుర్కొనలేరు
- కేంద్ర మంత్రిపై తెలంగాణ మంత్రి కేటీఆర్ ట్వీట్



**హైదరాబాద్,మే31(ప్రజా మంటలు) :** రెజర్ల నిరసనలపై స్పందించాలంటూ మీడియా ప్రశ్నించిన టైంలో కేంద్రమంత్రి మీనాక్షి లేఖి అక్కడ నుంచి పరుగుల తీసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై కాంగ్రెస్ నేతలు ఘాటుగా రియాక్ట్ అయింది. ఈ ఇష్యూపై తెలంగాణ మంత్రి కేటీఆర్ కూడా రీట్వీట్ చేశారు. ఆయన చేసిన ట్వీట్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

అయితే.. బీజేపీ ఎంపీ, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలని రెజ్లర్లు ఢిల్లీలో నెలరోజులుగా నిరసనలు చేస్తున్నారు. నిరసనను తీవ్రతరం చేస్తూ తమ పతకాలను సైతం గంగానదిలో పడేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి మీనాక్షి లేఖి మీడియా కంటపడింది. రెజ్లర్ల సమస్యలపై స్పందించాల్సిందిగా విలేఖరి ఆమెను ప్రశ్నించడంతో.. అక్కడ నుంచి తప్పించుకుని పరుగులు తీసిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. చలో చలో అంటూ మంత్రి మీనాక్షి లేఖి తన కారువైపు పరుగులు పెట్టింది. సదరు రిపోర్టర్ ఆమె వెంటే పరుగులు తీస్తుంటే ఆ సమస్యను చట్టం చూసుకుంటుందని చెబుతూ తప్పించుకుంది. ఇక ఈ ఘటనపై తెలంగాణ

మిగతా... 2లో



### దమ్ముంటే చైనా మీద

## సర్జికల్ స్ట్రైక్స్ చేయాలి

- బీజేపీపై అసదుద్దీన్ ఓవైసీ తీవ్ర స్థాయిలో మండిపాటు

**హైదరాబాద్,మే31(ప్రజా మంటలు) :** హైదరాబాద్ పాతబస్తీలో సర్జికల్ స్ట్రైక్' నిర్వహిస్తామంటూ తెలంగాణ భారతీయ జనతా

మిగతా... 2లో

### వరంగల్ నగరంలో

## మూడు మెడికల్ కాలేజీలు

- ప్రైవేట్ రంగంలో మెడికల్ కాలేజీ ప్రారంభం
- ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందన్న మంత్రి హరీష్



**వరంగల్,మే31(ప్రజా మంటలు) :** మూడు మెడికల్ కాలేజీల నగరంగా వరంగల్ మారిందని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రైవేట్ రంగంలో కూడా కాలేజీలు ముందుకు వస్తున్నాయని అన్నారు. హన్మకొండలో ఫాదర్ కొలంబో వైద్య కళాశాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, చీఫ్ విప్ వినయ్ భాస్కర్, ఎంపీ దయాకర్, మేయర్ సుధారాణితో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాదర్ కొలంబో కల నేడు నెరవేరిందని, ఉద్యమ సమయంలో నుంచి తాను దీని గురించి వింటు న్నానన్నారు. తెలంగాణ ప్రభుత్వం కుల, మతాల తేడా లేకుండా అందరికీ సమ అవకాశాలు ఇస్తుందన్నారు. 60 ఏళ్లలో 3 ప్రభుత్వ కాలేజీలు ఉంటే.. తొమ్మిదేళ్లలో ఆ సంఖ్య 21కి చేరిం దన్నారు.

3 ప్రభుత్వ, ప్రైవేటులో మొత్తం 20 మెడికల్ కాలేజీలు ఉంటే నేడు 55కు చేరాయన్నారు. ఎంబీబీఎస్ సీట్లు నాడు 2950 ఉండగా.. నేడు 8,340 సీట్లకు పెరిగాయన్నారు. వరంగల్ నగరంలో మూడు మెడికల్ కాలేజీలు ఉండే నగరమైందని, తెలంగాణ రావడం, సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. మెడికల్ కాలేజీ అంటే 500 పడకల ఆసుపత్రి వస్తదని, దీంతో ఇక్కడి వారికి ఉపాధి వస్తుం దన్నారు. ఈ ప్రాంతం ప్రాంతం అభివృద్ధి జరుగుతుందన్నారు. భూపాలపల్లి, జనగాంలో మెడికల్ కాలేజీలు వచ్చాయని, ములుగులో మెడికల్ కాలేజీ వస్తుందన్నారు. ఉత్తర తెలంగాణకు వైద్య సేవలు అందించేందుకు

మిగతా... 2లో

### రూ.లక్ష కోట్లతో

## గిడ్డంగుల నిర్మాణం

- 700 లక్షల టన్నుల ఆహార ధాన్యాల నిల్వలు
- దేశవ్యాప్తంగా గిడ్డంగుల సామర్థ్యం పెంపు
- సహకార రంగంలో పెద్ద ఎత్తున గోదాములు ఏర్పాటు
- కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడి




**న్యూఢిల్లీ,మే31(ప్రజా మంటలు) :**దేశవ్యాప్తంగా గిడ్డం గుల సామర్థ్యం పెంపునకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సహకార రంగంలో పెద్ద ఎత్తున గోదాములు ఏర్పాటు చేసేందుకు కేంద్రం రూ.లక్ష కోట్లతో గిడ్డంగుల కోసం కొత్త పథకాన్ని రూపొందించనుండగా.. 700 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను నిల్వ ఉంచే లక్ష్యంతో ఈ పథకం ఉండనుంది. ఇందులో భాగంగా సహకార రంగంలో పెద్ద ఎత్తున గోదాములను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ నేతృత్వంలోని కేబినెట్ ఆమోదం తెలిపింది. త్వరలోనే దీనిపై సబ్ కమిటీ ఏర్పాటు కానున్నట్లు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు వెల్లడించారు. దేశంలో ప్రస్తుతం గిడ్డంగుల సామర్థ్యం 1450 లక్షల టన్నులుగా ఉందని.. రాబోయే ఐదేళ్లలో దాన్ని 2,150 లక్షల టన్నులకు పెంచాలన్నదే తమ లక్ష్యమని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. సహకార రంగంలో ఈ కార్యక్రమం చేపట్టను న్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ధాన్యాల నిల్వ కార్యక్రమంగా దీన్ని మంత్రి అభివర్ణించారు. ప్రతి జిల్లాలో 2 వేల టన్నుల సామర్థ్యంతో గోదాములు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆహార పదార్థాల వృథాను తగ్గించేందుకు ఈ కార్యక్రమం తీసుకొచ్చినట్లు చెప్పిన మంత్రి.. గిడ్డంగులు

మిగతా... 2లో

### పొగాకు వ్యతిరేక

## హెచ్చరికలు తప్పనిసరి

- ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లకు కొత్త నిబంధనలు
- కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం




**న్యూఢిల్లీ,మే31(ప్రజా మంటలు) :** ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లకు పొగాకు వ్యతిరేక హెచ్చరికలను తప్పనిసరి చేస్తూ కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ బుధవారం నిర్ణయం తీసుకుంది. కొత్తగా తీసుకు వచ్చిన నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చింది. ఇకపై ఓటీటీలో ప్రదర్శితమయ్యే సినిమాలు,

మిగతా... 2లో




## తెలంగాణలో బీజేపీ బలపడుతోంది

- లక్షలాది మంది పార్టీలో చేరుతున్నారు
- పార్టీనుండి వెళ్లిపోతారని తప్పుడు ప్రచారం
- ఇది బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల కుట్ర మాత్రమే
- కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మే31(ప్రజా మంటలు) :** తెలంగాణలో బీజేపీ బలపడుతోందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. లక్షలాది మంది యువత బీజేపీలో చేరుతోందని చెప్పారు. బీజేపీలో చేరిన వారు మళ్లీ వెళ్లిపోతారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇది బీఆర్ఎస్, కాంగ్రెస్ ల కుట్ర అన్నారు. బీజేపీలో చేరిన వాళ్లు ఎవరూ బయటకి వెళ్లరని కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు. అంతేకాదు కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ డీలా పడింది అనడంలో వాస్తవం లేదన్నారు. బీజేపీ నిరాశ నిస్పృహలో లేదని స్పష్టం చేశారు. "పార్లమెంట్

మిగతా... 2లో

### ప్రజానాడి




### తెలంగాణ అంతటా

# పోటీ చేయండి

- దారుస్సలాంలో కూర్చుని ప్రేలాపనలా!?
- బీజేపీ సింహం.. సింగిల్‌గా పోటీ చేస్తుంది
- ఇన్నేళ్లుగా పాతబస్తీని ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారు
- బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



**హైదరాబాద్,మే31(ప్రజా మంటలు) :**బీజేపీ, ఎంఐఎం మధ్య మాటల తూటాలు ఓ రేంజ్‌లో పేలుతున్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ చేసిన కామెంట్స్‌తో బీజేపీ నేతలో ఫుల్ టు ఫుల్ ఫైరింగ్‌లో ఉన్నారు. తాజాగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తనదైన స్టైల్‌లో విరుచుకు పడ్డారు. దారుస్సలాంలో కూర్చుని ప్రేలాపనలా.. అంటూ ప్రశ్నించారు. దమ్ముంటే.. తెలంగాణ అంతటా పోటీ చేయాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్‌ను సంకలేసుకొస్తారో.. కాంగ్రెస్‌తో కలిసి వస్తారో రండి.. బీజేపీ సింహం.. సింగిల్‌గా పోటీ చేస్తుందంటూ మాటల తూటాలను వదలిరారు. అంతేకాదు ఎంఐఎం నేతలకు సూటి ప్రశ్నలు వేశారు. ఇన్నేళ్లుగా పాతబస్తీని ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారో చెప్పాలంటూ ప్రశ్నించారు. పాతబస్తీలోని ముస్లిం యువకులకు పాస్ పోర్టులు కూడా రాని దుస్థితి ఎందుకొచ్చిందని

మిగతా... 2లో



## ఎస్సీ రిజర్వేషన్ల చట్టబద్ధత సాధనకై ఉద్యమించాలి

### జూన్ 4న, నిర్వహించే ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభ కరపత్రం ఆవిష్కరణ

**భీమదేవరపల్లి మే 31 (ప్రజామంటలు):** ఎస్సీల వర్గీకరణ చట్టబద్ధత సాధనకై హనుమకొండలో నిర్వహించే ఉమ్మడి వరంగల్ జిల్లా మహా సభను విజయవంతం చేయడానికి కరపత్రాన్ని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మాట్లాడుతూ, గత 29 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం రాజీలేని పోరాటం చేస్తున్నామని అన్నారు. వర్గీకరణ చట్టబద్ధతకై ప్రజాఉద్యమాన్ని ఉవ్వెత్తిన రగిలించి, మాదిగ దండోరా ఉద్యమానికి న్యాయపరమైన ముగింపును సాధించుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్ లేకపోవడం మాదిగలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రేనికుంట్ల బిక్షపతి మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జూన్ 4 న, హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియంలో నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఎస్పి హనుమకొండ జిల్లా ఇంచార్జ్ మంద రాజు, రేణిగుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, నాగిన్ల చందర్, పార్నందుల సురేష్, జయకర్, సురేష్, రాజయ్య, రవీందర్, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సివిల్స్ టాపర్ కొయ్యడ ప్రణయ్ కుమార్

### సన్మానించిన బి.ఎస్.పి. పార్టీ

**జనగామ మే 31 (ప్రజామంటలు):** జనగామ జిల్లాకు చెందిన కొయ్యడ ప్రణయ్ కుమార్ యు.పి.ఎస్.సి. టాపర్ కు బి.ఎస్.పి. పార్టీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమానికి బి.ఎస్.పి. నాయకులు జేరుపోతుల



కుమార్ అధ్యక్షత వహించారు.

జిల్లా ఇన్ చార్జి నీర్మాల రత్నం ప్రణయ్ ను సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ సిహెచ్ రాజమౌళి తో కలిసి నిర్మాల రత్నం మాట్లాడుతూ.... కొయ్యడ లక్ష్మి ప్రభాకర్ దంపతులను అభినందించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు సివిల్స్ ర్యాంక్ సాధిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి సోమరాపు ఉపేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఇంఛార్జి ఇరుగు మహేందర్, జనగామ పట్టణ ఇన్ చార్జి రొడ్డ సుధాకర్, పాకాల ఇసాక్, లింగాల గణపురం మండల అధ్యక్షుడు గువ్వల బిక్షపతి, ప్యాట రాజు, జేరిపోతుల రఘు, పారునంది సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో రాహుల్ గాంధీకి స్వాగతం పలికిన కెపీఆర్ఐటీ విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

**జనగామ మే 31 (ప్రజామంటలు):** అమెరికా పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ మంగళవారం శాన్ ఫ్రాన్సిస్కో చేరుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి విమానాశ్రయంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు శామ్ పిట్రోడా, కెపీఆర్ఐటీ విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి శాలువా తో సన్మానించి, పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. రాహుల్ గాంధీ అమెరికాలోని పలు యూనివర్సిటీలల్లో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.



జూన్ 4న న్యూయార్క్‌లో భారతీయ సంతతి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఫ్రాన్సిస్కోలోని ప్రతిష్టాత్మక స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ విద్యార్థులతో రాహుల్ సంభాషించే అవకాశం ఉంది. ఆ తర్వాత వాషింగ్టన్‌లో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తారు. చట్టసభ సభ్యులు మరియు సంస్థలతో సంబంధం ఉన్న వ్యక్తులతో సమావేశాలు నిర్వహిస్తారు. రాహుల్ గాంధీ తన వారం రోజుల అమెరికా పర్యటనలో భారతీయ అమెరికన్లను కూడా ఉద్దేశించి ప్రసంగిస్తారు. జూన్ 4న న్యూయార్క్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొనడంతో ఆయన పర్యటన ముగుస్తుంది.



## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

### జడ్పీ ఛైర్మన్ డా. మారపల్లి సుధీర్ కుమార్

**భీమదేవరపల్లి మే 31 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని, మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో హనుమకొండ జిల్లా జడ్పీ ఛైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ తో కలిసి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జూన్ 2 వ, తేదీ నుంచి 22 వ, తేదీ వరకు ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం రోజువారి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రోజుకో కార్యక్రమం చొప్పున 21 రోజుల పాటు తెలంగాణ సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని అధికారులను ఆదేశించారు. ఈ దశాబ్ది ఉత్సవాలు పల్లెపల్లెనా 21 రోజుల పాటు ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని



సూచించారు.

అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వ యంతో పనిచేసి దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్, తహశీల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో లంకపల్లి భాస్కర్, ఎస్ఐ మహేం దర్, ఎంపీఓ నాగరాజు, వివిధ శాఖ అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్య దర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు ఎన్నిక

**బచ్చన్నపేట మే 31 (ప్రజామంటలు):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో బుధవారం రోజున బచ్చన్నపేట ప్రెస్ క్లబ్ (రి:నెంబర్ 272/2023) అధ్యక్షులు జంగిలి సాయిబాబా, ఉపాధ్యక్షులు చింతల రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి ముఖ్య అతిథిలుగా జనగామ




ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఉపాధ్యక్షులు చింతల మధుకృష్ణ హాజరయ్యారు. గౌరవ అధ్యక్షులుగా వనమైన వేంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా జేరిపోతుల రమేష్,సహాయ కార్యదర్శులుగా ఇజ్జగిరి కరుణాకర్, కోశాధికారిగా అల్వాల రాజు, సలహాదారు లుగా గొర్రె దేవదాసు, కార్యవర్గ సభ్యులుగా కర్రే సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... స్నేహ పూర్వక వాతావరణంలో అందరం కలిసి కట్టుగా ముందుకెళ్లి ప్రెస్ క్లబ్ ద్వారా మీడియా మిత్రులందరికీ అండగా నిలవాలని తీర్మానించు కున్నారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూ సమస్యల కృషికి తోడ్పాటునందిస్తాన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తు, మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికా రులు, పలు పార్టీల ప్రజల సహాయ సహకారాలతో ముందుకు సాగుతామని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు, జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపుతూ అందరం సమిష్టిగా కలసిమెలసి ప్రెస్ క్లబ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దెందుకు తమవంతు కృషి చేస్తామని అన్నారు. అనంతరం శాలువాలతో సన్మానించి, ఒకరికొకరు పరస్పర మిఠాయిలు తినిపించు కుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## పరామర్శించి ఆర్థిక సాయం

**సారంగాపూర్ మే 31 (ప్రజామంటలు):** మండలంలోని లక్ష్మీదేవి పల్లె గ్రామానికి చెందిన మాచర్ల శాంతమ్మ మరణ వార్త విని వారి స్వగృహానికి వెళ్లిన డాక్టర్ ఎడమల శైలేందర్ రెడ్డి ఇట్టి స్వర్గస్తులైన మాచర్ల శాంతమ్మ వారి భర్త బాలయ్య మరణించి రెండు సంవత్సరాలు అవుతుంది అయినా గాని అతను చనిపోయిన తర్వాత ఆయన సతీమణి ఇట్టి శాంతమ్మకు నేటి వరకు కూడా ప్రభుత్వ వితంతు ఆసరా పెన్షన్ అందడం లేదు, శాంతమ్మ భర్త అయిన బాలయ్య రెండు సంవత్సరాల కిందట మరణించినప్పుడు వారి స్వగృహానికి వెళ్లి వారి సతీమణి అయిన శాంతమ్మ ను ఓదార్చి ఆమెకు వితంతు పింఛను ప్రభుత్వం ఇచ్చేవరకు తాను సొంత డబ్బులు ప్రతినెల 2000 రూపాయలు ఇస్తానని మాట ఇచ్చిన జగిత్యాల నియోజకవర్గ బిజెపి ముఖ్య నాయకులు



శాంతమ్మకు పెన్షన్ అందిస్తున్న డాక్టర్ శైలేందర్ రెడ్డి గారు (ఫైల్

అయిన డాక్టర్ ఎడమల శైలేందర్ రెడ్డి నేటి వరకు కూడా ప్రతి నెల మొదటి వారంలో అక్షరాల 2000 రూపాయలు వారి ఇంటికి పంపడం జరి గింది. వారి స్వగృహానికి వెళ్లి వారి భౌతిక కాయానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వారితోపాటు సారంగాపూర్ మండల అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ మరియు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాం, మండల బిజెపి ఉపాధ్యక్షులు కంచర్ల నరేష్, అధ్యక్షులు కంచర్ల సంతోష్, మండల బిజెపి నాయకులు గుండేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకై కరాటే శిక్షణ అవసరం

### డిసిపి సీతారాం

**జనగామ మే 31 (ప్రజామంటలు):** ప్రస్తుతం స్వీయ రక్షణకై ప్రతి ఒక్కరు శిక్షణ పొంది ఉండాలని,ముఖ్యంగా అమ్మాయిలకు ఇది ఎంతో అవసరమని జనగామ డిసిపి సీతారాం అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో నూతనంగా ప్రారంభమైన వేద కరాటే అకాడమీ ప్రారంభ సమావేశం వేద అకాడమీ వ్యవస్థాపకులు త్రివిక్రమ రావు అధ్యక్షతన వహించగా డీసీపీ సీతారాం మాట్లాడుతూ.... కరాటే శిక్షణ వల్ల శారీరక దృఢత్వం, మానసిక వికాసం కొరకు యోగ, మెడిటేషన్ లు అవసరమని ఇవన్నీ నేర్పడడం కొరకు అకాడమీ ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల క్రమశిక్షణ అలవడుతుందని, చదువులో కూడా చక్కని ప్రతిభను



కనపరుస్తారని ,ఈ అకాడమీలో అమ్మాయిలు ఎక్కువగా సంఖ్యలో ఉన్నారని అన్నారు. వేద అకాడమీ వ్యవస్థాపకులు త్రివిక్రమ రావు మాట్లాడుతూ.... విద్యార్థి దశ నుండి క్రమశిక్షణను అలవాటు చేసి ఉత్తమమైన పౌరులను తయారు చేయడం అకాడమీ ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ లు చంద్రశేఖర్, రవి, సమ్మయ్య, వేణుమాధవ్, చంద్రశేఖర్ రావు, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



## మోట్ల తండాలో సర్పంచ్‌ని చెప్పుతో కొట్టిన యువకుడు

**మహబూబాబాద్ మే 31 (ప్రజామంటలు):** మహబూబాబాద్ మండలం మోట్ల తండాలో సర్పంచ్ ని చెప్పుతో కొట్టిన యువకుడు. గ్రామసభలో అబివృద్ధి పనుల నిధుల గోల్ మాల్‌పై సర్పంచ్ బానోతు సుమన్ నాయక్ ను ప్రశ్నించి దూషించి చెప్పుతో దాడి చేసిన గ్రామస్థుడు వర్రే మహేష్. గ్రామంలో అబివృద్ధి కుంటు పడి మౌలిక సదుపాయాలు కరువయ్యాయని మహేష్ ఆరోపణ. గ్రామంలో చేసిన అబివృద్ధిని చూసి ఓర్వలేకనే వ్యక్తిగత కక్షతోనే సర్పంచ్ బానోతు సుమన్ నాయక్ గిరిజనుడైన తనపై దాడి చేశారు.

## చెట్‌పల్లి లక్ష్మణ్‌ను పరామర్శించిన పేట భాస్కర్

**కోరుట్ల టౌన్ మే 31 (ప్రజామంటలు):** ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా మాజీ అధ్యక్షులు, పత్రిక విలేఖరి చెట్ పల్లి లక్ష్మణ్ సతీమణి సరిత అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందడం ఎంతో బాదకరమని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పేట భాస్కర్ అన్నారు. బుధవారం కోరుట్ల లో లక్ష్మణ్ కుటుంబాన్ని తన నివాసంలో



పరామర్శించారు ఈ సందర్భంగా లక్ష్మణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదు కోవాలని కోరారు. తనతో పాటు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మాట్ల బుచ్చన్న, జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ బలవంతుల సురేష్, మోహన్ తదితర సంఘ నాయకులు పరామర్శించారు.

## ఆంగ్ల భాష పట్ల అభిరుచి పెంచుకోవాలి

### నోడల్ అధికారి సత్యనారాయణ

**జనగామ మే 31 (ప్రజామంటలు):** విద్యార్థులలో ఆంగ్ల భాష పట్ల భయాన్ని తొలగించి, అభిరుచిని పెంచడానికి ఉచిత శిక్షణా తరగతులు ఎంతో ఉపయోగపడతాయని డిఎస్ యుటిఎఫ్ వేసవి సెలవులో ఈ కార్యక్రమాల నిర్వహణ అభినందనీయమని, జనగామ మండల నోడల్ అధికారి సత్యనారాయణ అన్నారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రం




లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టిఎస్ యుటిఎఫ్, పూలే అధ్యయన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 7 రోజుల ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల ముగింపు సమావేశం జనగామ మండల అధ్యక్షులు నాగరాజు అధ్యక్షత నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన నోడల్ అధికారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘు వంశీ, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్.ఎం. కృష్ణమూర్తి, రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించిన, కనకయ్య, త్రివిక్రమ రావు, శ్రీనివాస్, మాధవి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

### అవగాహన ర్యాలీ

**భీమదేవరపల్లి మే 31 (ప్రజామంటలు):** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య మరియు ఆరోగ్య శాఖ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంగర ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని ప్రారంభిం



చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డా. రహమాన్, డా. శ్రీనాథ్ మాట్లాడుతూ.... ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని 1987లో ప్రారంభించారని పొగాకు ఉత్పత్తుల వాడకం మూలంగా క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని, ధూమపానం ఆరోగ్యానికి హానికరమని, పొగాకు ఉత్పత్తులను వాడి ఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేయడం వలన పర్యావరణానికి ముప్పు అని ఆయన తెలిపారు. కోత్ప చట్టము 2003 ప్రకారంగా బహిరంగ ప్రదేశాలలో పొగ త్రాగడం చట్ట విరుద్ధమని 18 సంవత్సరాల లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులను విక్రయించకూడదని పేర్కొన్నారు. అనంతరము పొగాకు ఉత్పత్తులను వాడబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహన ర్యాలీలో కేఎల్ఎన్ స్వామి స్వర్ణలత, మౌనిక ఎం. స్వరూప, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పుడంతా తెలంగాణ మోడల్

తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత దశాబ్ద కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశాయనే చెప్పాలి. అనేక సమస్యలకు పరిస్కారం చూపారు. అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. 9ఏళ్లు పూర్తయి దశాబ్దంలోకి వెళుతున్న తరుణంలో అనేకానేక కార్యక్రమాలు, వాటి ఫలితాలు మన కళ్లముందున్నాయి. ప్రధానంగా సాగునీటి రంగంలోనూ, విద్యుత్ రంగంలోనూ కీలక నిర్ణయాలు తీసుకోవడంతో మంచి ఫలితాలు వచ్చాయి. అనేక సమస్యలు వెన్నాడు తున్నా.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డ తరవాత ప్రధాన సమస్యలకైనా పరిష్కారం దక్కింది. ఇంకా అనేక సమస్యలు ఉన్నాయి. అయితే ఆర్థిక పర మైన నిర్ణయాల్లో విచ్చలవిడి కారణంగా రాష్ట్రంలో మరిన్ని సమస్యలకు కారణమవు తోంది. ఈ సమస్యలపై కెసిఆర్ దృష్టి సారించాల్సి అవసరం ఉంది. ఇక రైతు రుణమాఫీ అన్నది కూడా నిరంతరాయంగా కొనసా గించడం సరికాదు. రైతులకు కావాల్సింది మాఫీలు కాదు..పంటలు పండగానే కొనుగోలుచేసి వారు రోడ్డెక్క కుండా చేయగలగాలి. విత్తనాలు, ఎరువుల అందుబాటులో ఉంచాలి. ఏ పొలంలో ఏ పంట వేయాన్నది క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల ద్వారా చెప్పించాలి. అదేపనిగా వరి వేయడం కాకుండా డిమాండ్ ఉన్న పంటలను పండించేలా..వాటిని కొనుగోలు చేస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలి. మార్కెట్ యార్డులు, రైతు సంఘాలను బలోపేతం చేయాలి. రైతు బంధు సమితి నేతలు ఏనాడూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతుల సమస్యలపై ఆరా తీయడం లేదు. ఉత్సవ విగ్రహం లాంటి నేతలను పక్కన పెట్టాలి. అలాగే ఉచిత విద్యుత్‌పైనా నియంత్రణ ఉండాలి. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగాన్ని అంచనా వేయాలి. అలాగే వ్యవసాయానికి నిజంగానే ఎంత కరెంట్ అవసరమో అంతే ఉచితంగా ఇవ్వాలి. దుబారాకు కళ్లెం వేయకపోతే దాని ప్రభావం కూడా తీవ్రంగా ఉంటుంది. జూన్ 2న అవతరణ దినోత్సవాలు జరుపు కుంటున్న వేళ కఠిన నిర్ణయాలతో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ముందడుకు సాగాలి. వివిధ రంగాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు పడ్డాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలం బించిన అన్ని విధానాలను ప్రజలు గమనిస్తున్నారు. ఈ పనులన్నీ వారు కోరుకుంటున్నవే. కెసిఆర్ పై ప్రజలు విశ్వాసాన్ని ఉంచి నందుకు అందుకు తగ్గట్లుగా హామీ లను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్దితో అమలు చేయాలి. తెలంగాణ కోటి రతనాల వీణగా భాసిల్లా లంటే అందుకు కావలసిన సంకల్పబలాన్న కెసిఆర్ సమృద్ధిగా సమకూర్చు కున్నారు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణలో గతంలో మునుపెన్నడూ జరగని పనులు జరిగాయని చెప్పుకోవాలి. ఇంటింటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందజేసే మిషన్ భగీరథ, చెరువులను పునరుద్ధరించి వాటిలో పుష్కలంగా నీళ్లు ఉండేటట్టు చూసే మిషన్ కాకతీయ, రెండు పడక గదుల ఇళ్లు, 36లక్షల మందికి ఆసరా పథకం కింద పెన్షన్లు అందజేత వంటి వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థంగా చేపట్టింది. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటివి కూడా ఎన్నో ఉన్నాయి. అన్నింటికి మించి హరితహారం కార్యక్రమం తెలంగాణకు పెద్ద అసెట్ కానుంది. ఇది పక్కాగా అమలయితే పచ్చదనం వెల్లివిరుస్తుంది. ఉచిత విద్యుత్ పథకం మంచిదే అయినా సమీక్షించుకుని పక్కాగా అమలు చేయాల్సి ఉంది. ఎపిలో శ్రీకాకుళం జిల్లాలో మీటర్లు పెట్టడం మంచిపరిణామం.



దీంతో 30శాతం విద్యుత్ ఆదా అయ్యింది. ఈ విషయాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వయంగా ప్రకటించారు. ఈ తరహా విధానం అమలు చేయడంతో మంచి ఫలితాలు రాబట్టారు. మరిన్నిజిల్లాల్లో మీటర్లు పెట్టడం కోసం ప్రయత్నాలు సాగుతున్నాయి. ఉచిత విద్యుత్‌కు విఘాతం కలిగించకుండా మీటర్లు పెట్టి లెక్కించుకోవడం అన్నది అకౌంట బులిటీని తెలియచేస్తుంది. ఇదే తరహాలో తెలంగాణలో మీటర్లు పెట్టి ఏ రైతులకు ఎంత పొలం ఉంది.. వారు ఏ పంటలు వేస్తున్నారో లెక్క తీయాలి. ఏపంటకు ఎంత విద్యుత్ అసవరమో అన్నది గుణించాలి. అన్నింటికి మించి పాతబస్తీలో అక్రంగా వాడుతున్న కరెంట్‌పై కన్నేయాలి. దీనిని అరికట్టకుంటే బిల్లులు కట్టేవారిపైనే భారం పడుతోంది. ఇదే సందర్భంలో ఖజానాకు భారంగాను, ప్రజలకు భారంగానూ మారుతున్న పథకాలను సమీక్షించు కోవడంలో తప్పులేదు. విద్యుత్ వాడకంపై నియంత్రణ లేకుంటే ఉచిత పథకాలు మెడకు చుట్టుకుంటాయి. ఇదే సందర్భంలో దుబారాను అరికట్టకపోతే మరింత భారం తప్పదు. ఇది ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్తిస్తుంది. ఇప్పటికే జీతాలకు, పెన్షన్లకు కష్టంగా మారింది. ఈ క్రమంలో పథకాలను సమీక్షించుకుని కఠిన నిర్ణయాలతో ముందుకు సాగాలి. ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు చారిత్రక ఘట్టంగా పేర్కొనాలి. స్వాతంత్ర్య వచ్చాక ఇంతటి కీలక నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు లేవు. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాలో చేశారు. దేశంలో ఇంతటి అరుదైన నిర్ణయం తెలంగాణలో మాత్రమే జరిగింది. ఆశలను కల్పించ డం వేరు.. వాటిని సాకారం చేయడం వేరు. తెలంగాణ కలను సాకారం చేసిన వ్యక్తిగా ధీరోదాత్త నాయకుడి గా కెసిఆర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఒక్కో హామిని సాకారం చేసే దిశగా సిఎం కెసిఆర్ అడుగులు వేస్తున్నారు. ప్రజలు భాగస్వాములైతే తెలంగాణ పురోభివృద్ధి లో కీలకం కానుంది. ఇక మరో విశేషమేమంటే సమైక్య రాష్ట్రం అవసరాలకు అనుగుణంగా రూపొందించిన అనేక పథకాలను, చట్టలాను మార్పు చేసుకుంటే తెలంగాణ అస్తిత్వానికి అనుగుణంగా సాగడం అన్నది కెసిఆర్ తీసుకున్న అతిపెద్ద నిర్ణయంగా చెప్పుకోవాలి.ఇకపోతే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కూడా తెలంగాణ ఓ వెలుగు వెలుగుతోంది. దేశానికి ఈ పథకం ఆదర్శం కాబోతున్నది. పేదలు కూడా గౌరవంగా బతికేలా చేస్తున్న ఈ పథకం అందరి ప్రయోజనాలు నెరవేర్చ గలగాలి. రెండు పడకగదుల ఇళ్లు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. తమకూ అటువంటి ఇళ్లు రాబోతున్నయన్న ఆనందంలో ఉన్నారు. అధికారులు, ఇదే సందర్భంలో గత ఎనిమిదేళ్లలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకునే తరుణం ఇది. అనేక పథకాలు గుదిబండగా ఉన్నాయి. ఆర్థికంగా దెబ్బ తీస్తున్న పథకాలను సమీక్షించు కోవాలి. లేకుంటా ఖజానాపై తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే దండగ మారి పథకాలను సమీక్షించుకోవాలి. కిలో రూపాయి బియ్యం పథకం తక్షణం సవరించాలి. అలాగే రైతుబంధునుంచి అనర్హులను కూడా తొలగిం చాలి. పెన్షన్ స్కీమ్‌ను 60 ఏళ్లనుంచే మొదలు పెట్టేలా కొనసాగించాలి. అందులోనూ అనర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలి. లేకుంటే ఇవన్నీ కూడా ఖజానాపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఇక గురుకులాల ఏర్పాటు కూడా ఓ విప్లవాత్మకమైన మలుపుగా చెప్పుకోవాలి. పేదలకు ఉచిత విద్యను అందించే క్రమంలో ఇదో అపురూపమైన ఘట్టంగా చెప్పుకోవాలి. చేపట్టిన పనిని చివరి వరకు వదలకుండా చేసే ధైర్యం, స్థైర్యం ఉన్న సిఎంగా కెసిఆర్ సంస్కరణల్లోనూ ముందుండాలి. ఈ సారి కూడా రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చింది. అందుకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే పంటల కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు నష్టపోతున్నారు. ఇవన్నీ సమీక్షించుకుంటేనే ప్రజలకు మేలు చేసిన వారు అవుతారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

“ప్రజా మంటలు” తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని “యూ ట్యూబ్”లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## అనుకుంది ఒకటి అయింది ఇంకోటి

ఒకప్పుడు రఘునాథపురంలో రామ నరసయ్య అనే వ్యాపారి ఉండేవాడు. చిల్లర వ్యాపారం చేసి పైసా పైసా కూడా పెట్టేవాడు. కొంతకాలానికి బాగా డబ్బులు సంపాదించాడు. అతడు పైస పోతే ప్రాణం పోయే రకం. అడ్డగోలుగా ఖర్చు పెట్టేవాడు కాదు. కనీసం దానధర్మాలు కూడా చేసేవాడు కాదు. అందరూ అతన్ని పిసినారి, లోభి ,పైసముచ్చు, గబ్బోడు... ఇలా రకరకాల పేర్లతో పిలిచేవారు. అంతేకాదు పిల్లికి బిచ్చం పెట్టడు, ఇంటిపైన కాకిని సైతం వాల



నియ్యడు అని ఇలా రక రకాలుగా ఎందరు అనుకున్నప్పటికీ ఆయన మాత్రం అవేమీ పట్టించుకునే వాడు కాదు. తన పని ఏదో తాను చేసుకుంటూ పోయేవాడు. ఇలా కొంతకాలం గడిచింది.

ఒకనాడు వ్యాపార నిమిత్తం రామ నరసయ్య పట్నం వెళ్ళాడు. వ్యాపారం ముగించుకునే సరికి సాయంత్రం చీకటి పడింది. రఘునాథపురం వెళ్ళాల్సిన ఆఖరి బస్సు కూడా వెళ్ళిపోయింది. వెళ్లడానికి ఎలాంటి ఇతర రవాణా సౌకర్యాలు లేవు. ఇంటికి ఎలా వెళ్ళాలి అని ఆలోచిస్తున్న సమయంలో అదే ఊరికి సంబంధించిన ఓ నలుగురు వ్యక్తులు కలిశారు. బస్సు వెళ్లిపోయిన విషయం తెలుసుకుని “టాక్సీలో పోదాం వస్తావా... రాంనర్సయ్యా?” అంటూ అడిగారు. “టాక్సీ చార్జి మాట్లాడినంక వస్తానో లేదో చెప్తాను “ అని రామ నరసయ్య అన్నాడు. ఆ టాక్సీ వాడు బస్సు చార్జి కన్నా డబల్ చార్జి ఇస్తేనే వస్తానన్నాడు. రామ నరసయ్య మాత్రం అనవసరంగా డబల్ చార్జి ఎందుకని, తాను రానని కరా కండిగా ముఖం మీదే చెప్పేశాడు చేసేదిలేక ఆ నలుగురు మాత్రం టాక్సీలో వెళ్లిపోయారు.

రఘునాథపురం పట్నానికి నాలుగు మైళ్ళ దూరంలోనే ఉండడంతో నడుచుకుంటూ పోవాలని అనుకున్నాడు. పైగా అది ఎండాకాలం కావడంతో రాత్రిపూట వెన్నెల ఉంది. హాయిగా నడుచుకుంటూ బయలుదేరాడు. కొంత దూరం బయలుదేరాక..” ఆ పిచ్చి సన్నాసులు అనవసరంగా డబల్ చార్జీలు చెల్లించి నష్టపోయారు. అయినా వారికి డబ్బు విలువ ఏం తెలుసు? “ మనసులో అనుకుంటూ నడవసాగాడు.

అలా మరి కొంత దూరం వెళ్ళాక దట్టమైన చెట్ల చాటు నుంచి ఏవో మాటలు గుసగుసమని వినిపించాయి. రామ నరసయ్య కు మాత్రం లోపల గుబులు పుట్టనే పుట్టింది. అది ఎండాకాలం కావడంతో ఆ రోజులలో దొంగలు బెడద కూడా బాగా ఉండేది. ఎవరది... ఎవరది... గంభీర స్వరంతో అనుకుంటూ ముందుకు వెళు తున్న సమయంలోనే చెట్ల పొదల చాటు నుండి ఇద్దరు దొంగలు వచ్చి కత్తులతో బెదిరించి అతని దగ్గర ఉన్న సొమ్మునంత దోచుకు వెళ్లారు. రామ నర్సయ్య మాత్రం లబోదిబోమంటూ ఏడ్చుకుంటూ అతి కష్టం మీద ఊరికి చేరుకున్నాడు. జరిగిన విషయము పది మందితో చెప్పాడు. అందరూ కలిసి కట్టెలతో దొంగల జాడ కొరకు జరిగిన ప్రాంతానికి వచ్చారు. ఇంకేముంది అక్కడ నుండి దొంగలు ఎప్పుడో పలాయనం చెందారు. చేసేది లేక అందరూ ఊరికి చేరుకున్నారు. జరిగిన విషయమంత ఊరు మొత్తం తెలిసిపోయింది.

తెల్లారినంక ఆ నలుగురు వచ్చి ... “ చూశావా రంగయ్య మాతో రమ్మంటే రావైతివి. కేవలం చార్జికి భయపడి రాలేకపోతివి. ఇప్పుడేం జరిగింది. ఉన్నదంతా దోచుకుపోయిరి. అక్కడక్కడ దొంగలు తిరుగుతున్న విషయం నీకు తెలుసు. అయినా నీవు మొండికి వెళ్లి ఇంత పని చేసుకుంటివి “. అని అన్నారు. అప్పుడు రంగయ్య” నిజమే! మీ మాట విని మీతో పాటే వస్తే నా సొమ్ము పోయేది కాదు. నాకు ఈ గతి పట్టేది కాదు. ఈ పిసినారికి ఏది జరగాలో అదే జరిగింది. ఏం చేస్తాం! అంతా నా కర్మ. గిట్ల జరిగేది ఉంటే గిట్లా ఉంటది”. అనుకుంటూ అక్కడ నుండి మెల్లగా ఇంట్లోకి జారుకున్నాడు .

- కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి
9441561655

## బాల లందరికీ విద్య ఉత్త మాటేనా?
# చిన్నారుల భవిష్యత్తు అంధకారమేనా!

### జూన్ 1...అంతర్జాతీయ బాలల దినోత్సవం

నిరక్షరాస్యత నిర్మూలనే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా- దేశంలో బాలలందరికీ విద్య గగన కుసుమమే అవుతోంది. సార్వత్రిక విద్యా వ్యాప్తికి ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విద్యాగంధం లేక బాలకార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్య త్తును అంధకార మయం చేసుకుంటున్నారు.




ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హొటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపు తున్నారు.



వ్యవసాయ పను లకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్ల వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం.

యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ - ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించు కునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించక పోవడం ఆక్షేపణీయం.

ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది.


28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియ మించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశిం చింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవ త్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్ర మాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి, నిర్బంధ ప్రాథ మిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవ గాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాద నపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# అమరవీరుల స్మృతి మందిరం

60 ఏండ్ల కళ ఎన్నో బలి దానాలు, ఆత్మహత్యలు, విద్యార్థుల నిరసనలు, అట్టుడికిన విశ్వవిద్యాలయాలు, ఉద్యమాల ఊపిరిలో ఆవేశపు అంచులలో అణచివేసిన యుద్దంలో గళమెత్తిన గొంతులతో గర్జించే గలముతో సాధించిన సమరంలో అసువులు బాసిన యువ కెరటం ప్రాణాలతో పోరాటం రగిలిన అగ్నిగుండమై నాలుగు కోట్ల జన సమూహమై వినబడిన పదమే 'జై



తెలంగాణ' ప్రాణాలను అర్పిస్తే మిగిలేది బూడిద, పౌరుషంతో పోరాడితే వచ్చింది రా తెలంగాణ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 1969లో జరిగిన తొలి ఉద్యమంతో పాటు మలిదశ ఉద్యమంలోనూ వందలాది మంది ప్రాణాలు అర్పించారు. తెలంగాణ ఉద్యమానికి అనునిత్యం ప్రేరణగా నిలిచిన అమరవీరుల స్మృతి యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచేందుకు శాశ్వత స్మృతి చిహ్నాన్ని ప్రభుత్వం నిర్మించింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అమరవీరుల స్మృత్యర్థం అత్యాధునిక స్మారక భవనాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ స్మారక భవనంలో తెలంగాణ చరిత్రకు సంబంధించిన సకల వివరాలను తెలియజేసేలా ఏర్పాటు చేశారు. ఐదు అంతస్తుల్లో నిర్మిస్తున్న ఈ భవన నిర్మాణాన్ని 42 మీటర్ల ఎత్తులో 10,300 చ.మీ. విస్తీర్ణంలో భవనమంతటా ఎసి సౌకర్యంతో పాటు మూడు లిస్టు కూడా ఉంటాయి. రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించబడిన ఈ భవన నిర్మాణంలో రోజూ 200 మంది వరకు పని చేశారు. గ్రౌండ్ ఫ్లోర్లో వివిధ రకాల వర్క్ షాపులు నిర్వహించుకునేందుకు అనువుగా ఏర్పాట్లు చేసారు. 10,656 చదరపు అడుగులతో నిర్మిస్తున్న మొదటి అంతస్తులో తెలంగాణ మ్యూజియం, అమరుల ఫోటో గ్యాలరీ, ఆడియో విజువల్ రూమును ఏర్పాటు చేశారు. 16,964 చదరపు అడుగుల నిర్మాణం ఉండే రెండో అంతస్తులో కన్వెన్షన్ హాలు, 8,095 చదరపు అడుగులు ఉండే మూడవ అంతస్తులో రెస్టారెంట్, హుస్సేన్ సాగర్ సమీపంలోని పర్యాటక అందాలను చూడటానికి వ్యూ పాయింట్, రెస్టారెంటు ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్ర, తెలంగాణ మహానుభావులకు సంబంధించిన ఫోటోలు, ఇతర రూపాల్లో తెలియజేయడానికి ఏర్పాట్లు చేశారు. ఈ భవనం చుట్టూ పచ్చదనంతో కూడిన అతి పెద్ద పార్కును ఏర్పాటు చేయనున్నారు. పర్యాటకులు తెలంగాణ చరిత్ర తెలుసుకోవడమే కాకుండా ఇక్కడ కొంతసేపు సేదదీరేలా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. 1200 టన్నుల స్టీల్‌తో మొదటి నుంచి చివరి అంతస్తు వరకు అమరజ్యోతి నిర్మాణం జరుగుతోంది. పైన 54 %ఇ% 37 మీటర్ల ప్రమిద ఉంటుంది. ఈ ప్రమిదపై 26 మీటర్ల ఎత్తున వెలుగుతున్న జ్యోతిని నిర్మిస్తున్నారు. ఈ జ్యోతి నిరంతరం వెలుగుతూనే ఉంటుంది. మూడో అంతస్తు నుండి అమరుల జ్యోతికి నివాళులు అర్పించడం, ప్రపంచంలోనే అతిపెద్ద స్టెయిన్ లెస్ స్టీల్ నిర్మాణంగా ఈ అమరజ్యోతి అరుదైన రికార్డ్ సృష్టించబోతంది. 3.29 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన ఈవైవిధ్య నిర్మాణం అంచనా వ్యయం రూ. 179 కోట్లు. 48 మీటర్ల ఎత్తులో, 50 మీటర్ల వెడల్పుతో, 28 అడుగుల లోతు లో మూడు అంతస్తులతో వెలుగుతున్న జ్యోతి రూపంలో తెలంగాణ అమరవీరుల స్థూపం ఆకట్టుకోనుంది. అమరుల జ్యోతి చుట్టూ ప్రదక్షిణలు చేయవచ్చు. ఎటువంటి అతుకులు లేకుండా జ్యోతి భారీ ప్రమిదను పోలిన ఆకారంలో కనిపించడం ఈ నిర్మాణం మరో ప్రత్యేకత. ప్రమిదకు ముందు భాగంలో వెలుగుతున్న ఒత్తి ఆకారంలో ఎత్తైన నిర్మాణం ప్రత్యేక ఆకర్షణ కానుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న ఈ కట్టడం లోపలి భాగంలో మూడు అంతస్తులు నిర్మించి మొదటి అంతస్తులో మ్యూజియం, రెండో అంతుస్తులో కన్వెషన్ హాల్, మూడో అంతస్తులో దీపాకార్ని దర్శించేలా ప్రత్యేకంగా నిర్మాణం రూపొందించారు. అమరజ్యోతిని ఆనుకుని బయటవైపు చుట్టూ ఆహ్లాదకరమైన గ్రీనరీతో కూడిన పార్క్‌పై నుంచి కిందకు జాలువారతున్న నీటి ప్రవాహం అందాలు, మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశారు. శంకుస్థాపన చేసిన నాటి నుంచి ఎంతో మంది శిల్పులు ఇచ్చిన తెలంగాణ అమరుల స్థూపం నమూనాలను పరిశీలించిన ప్రభుత్వం వెంకట రమణారెడ్డి రూపొందించిన నమూనాను ఎంపిక చేశారు. తొలి దశ ఉద్యమంలో తొలి అమరుడైన శంకర్ నుండి మలిదశ ఉద్యమంలో చివరి వరకు పోరాడిన కాసోజు శ్రీకాంతా చారి లాంటి 1200 ప్రత్యేక తెలంగాణ ఉద్యమ అమరవీరులకు ఈ స్మృతి మందిరం అంకితం.

# నీతి ఆయోగ్ నిరర్థకత

గత శనివారం నాడు న్యూఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా భారత దేశాన్ని మంచి మార్పు దిశగా నడిపించే జాతీయ సంస్థ) ఎనిమిదవ పాలక మండలి సమావేశాన్ని 11 రాష్ట్రాల ముఖ్యమంత్రులు బహిష్కరించడం ఆ సంస్థ ప్రయోజకత్వంపై దట్టమైన చీకట్లను పరిచింది. 2047 నాటికి భారత దేశ పరిపూర్ణ అభివృద్ధిని సాధించడం ప్రధానాంశంగా ఏర్పాటైన ఈ సమావేశానికి ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కలిసి టీం ఇండియాగా పని చేయాలని ఆ విధంగా 2047 నాటికి వికసిత భారతాన్ని సాధించాలని ఉద్బోధించారు.

ప్రధాని మోడీ నోట వినవచ్చే టీం ఇండియా నినాదం ఎంత బూటకమైనదో, మరెంత కుత్సితమైనదో ఆచరణలో లెక్కలేనన్ని సార్లు రుజువైంది. బిజెపియేతర రాజకీయ పక్షాల పాలనలోని రాష్ట్రాలను ఆయన ప్రభుత్వం ఎంతగా నిర్లక్షం చేస్తున్నదో, వాటి అభివృద్ధిని ఎన్ని రకాలుగా అడ్డుకుంటున్నదో, వీలైనప్పుడల్లా ఆ ప్రభుత్వాలను కూల్చడానికి ఎన్ని కుట్రలు పన్నుతున్నదో ప్రత్యేకించి వివరించనక్కర లేదు. అటువంటి విద్రోహ చరిత్ర కలిగిన ప్రభుత్వ ప్రధాని టీం ఇండియా అనే మాటను ఎలా ఉచ్ఛరించగలుగుతున్నారో ఊహించడం సాధ్యం కాదు. తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు గత ఏడాది జరిగిన నీతి ఆయోగ్ ఏడవ సమావేశాన్ని కూడా బహిష్కరించారు. ఆ సందర్భంగా ఆయన ప్రధాని మోడీ వైఖరిని చెరిగి వదిలిపెట్టారు. నీతి ఆయోగ్ ఒక పనికిరాని, ప్రభావరహితమైన సంస్థ అని అన్నారు. నీతి ఆయోగ్ చేసే సిఫారసులను మోడీ ప్రభుత్వం బుట్టదాఖలా చేస్తున్నదని, అలాగే రాష్ట్రాల రుణ యత్నాలకు విఘాతం కలిగిస్తున్నదని, కార్పొరేట్ శక్తుల రుణాలను మాఫీ చేస్తున్నదని ఆయన అన్నారు. దేశాభివృద్ధిలో రాష్ట్రాలను సమాన భాగస్వాములుగా పరిగణించకపోడాన్ని ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథలకు రూ. 24 వేల కోట్లు గ్రాంట్‌గా ఇవ్వాలని నీతి ఆయోగ్ 2016లో సిఫారసు చేయగా, ఇప్పటి వరకు రూ. 24 పైసలు కూడా ఇవ్వలేదని ఆయన చీల్చి చెండాడారు. నీతి పుట్టుకే ఒక అస్తవ్యస్త పరిణామం. అంతకు ముందు ఎంతో పకడ్బందీగా వుంటూ వచ్చిన ప్రణాళిక సంఘం శిరస్సును ప్రధాని మోడీ తొలిసారి అధికారంలోకి రావడంతోనే ఖండించారు.

పంచవర్ష ప్రణాళికల ద్వారా ఒక పద్ధతి ప్రకారం దేశ సర్వతోముఖ వికాసాన్ని సాధించడం కోసం స్వాతంత్ర్యానంతరం 1950 మార్చిలో ఏర్పాటైన ప్రణాళిక సంఘం అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి వీలైనంత వరకు పాటుపడింది. నిజమైన సహకార సమాఖ్య విధానాన్ని అమలు పరిచింది. దాని తల తరిగి వచ్చిన నీతి ఆయోగ్ అందుకు పూర్తి విరుద్ధంగా నిరూపించుకొంటున్నది. కేంద్రం దాని పెడరెక్కలు విరిచికట్టి తన సొంత దుర్విధానాలను అమలు పరుస్తున్నది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చకుండా, అవి సమకూర్చుకొంటూ వుంటే దానిని అడ్డుకొంటూ కేంద్ర పాలకులు దేశ వికాసానికి పట్టిన చెద పురుగుల్లా వ్యవహరిస్తున్నారు. ప్రధాని మోడీ తొలిసారి అధికారం చేపట్టిన 2014లో దేశం అప్పు రూ. 65 లక్షల కోట్లు కాగా, గత మార్చి నాటికి అది రూ. 155.8 లక్షల కోట్లకు చేరుకొన్నది. ఇంతగా అప్పులు చేస్తున్న ప్రధాని వేరొకరు లేరు. అయితే ఆయన రాష్ట్రాలకు మాత్రం వ్యయ కర్తనం (పొదుపు) గురించి తరచూ నీతులు చెబుతుంటారు. తాజా నీతి ఆయోగ్ సమావేశంలో కూడా ప్రధాని మోడీ ఇదే ఉద్బోధ చేశారు. కోడలికి బుద్ధి చెప్పే అత్త వైఖరికి ఇంత కంటే నిదర్శనం అవసరమా? ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తాను నీతి ఆయోగ్‌ను బహిష్కరించడంపై వివరిస్తూ కేంద్రం రాజ్యాంగ నియమాలను, ప్రజాస్వామిక సూత్రాలను అగౌరవ పరుస్తున్న నేపథ్యంలో, సహకార సమాఖ్య అనే ఆలోచనను అవహేళన పరుస్తున్న పరిస్థితుల్లో ఈ సమావేశాలకు హాజరు కావడం అర్థం లేని పని అని స్పష్టం చేశారు.

ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల గవర్నర్లు తమ రాజ్యాంగ విహిత విధి విధానాలను పక్కన పెట్టి కేంద్ర పాలకుల చెప్పుచేతల్లోని ఏజెంట్లుగా పని చేయడం అలవాటు చేసుకొన్నారు. గతంలో పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా వుండిన ప్రస్తుత ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఈ విషయంలో అందెవేసిన చేయిగా రుజువు పరుచుకొన్నారు.

కేరళ, తమిళనాడు, తెలంగాణ గవర్నర్లు ఆయన అడుగు జాడల్లో నడుస్తున్నారు. రాష్ట్ర మంత్రివర్గాలు జనహిత పాలన కోసం ఆమోదించి పంపిన బిల్లులను నెలల తరబడి తమ వద్ద వుంచుకొని చెప్పనలవికాని ఇబ్బందులు పెడుతున్నారు.

# శాంతి భద్రతలు కాపాడంలో పోలీసుల కృషి అమోఘం

### తొమ్మిదిన్నర సంవత్సరాల్లో ఎలాంటి అలజడి లేదు

### రాష్ట్ర క్రీడా శాఖా మంత్రి శ్రీనివాస్ గౌడ్

### డ్రగ్స్ నార్కోటిక్స్ వింగ్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో వింగ్స్ ఏర్పాటు

**హైదరాబాద్,మే31(ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్రంలో రెండు కీలక విభాగాలు డ్రగ్స్ నార్కోటిక్స్ వింగ్ & తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వింగ్స్ ఏర్పాటు చేశారు. బంజారాహిల్స్ లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో వింగ్స్ ను రాష్ట్ర హోం మంత్రి మహమ్మద్ అలీ ప్రారంభించారు. తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో వింగ్ కు ఛీఫ్ గా సీవీ ఆనంద్, తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వింగ్ కు ఛీఫ్ గా స్టీఫెన్ రవీంద్ర నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా శాఖా మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. క్రీడా శాఖా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..



తొమ్మిదిన్నర సంవత్సరాల్లో హైదరాబాద్‌లో ఎలాంటి అలజడి లేదు అని ఆయన పేర్కొన్నారు. శాంతి భద్రతలు కాపాడంలో పోలీసుల కృషి అమోఘం అంటూ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల సైబర్ నేరాలు పెరుగుతున్నాయి.. దేశంలో ఎక్కడ ఏది జరిగిన తెలంగాణ పోలీస్ ల సలహా తీసుకుంటున్నారు.. వ్యవస్థలో పోలీసుల పనితీరు వల్లే అభివృద్ధి సాధ్యం అవుతుంది అని ఆయన తెలిపారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం మరింత పెరిగింది అని క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మాదక ద్రవ్యాలు ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి రవాణా అవుతూన్నాయి.. భారత దేశ చట్టాల్లో మార్పు రావాలి.. సమైక్య ఆంధ్రప్రదేశ్ లో పోలీస్ వ్యవస్థ దయనీయంగా ఉండేది.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ మోడల్ పోలీసింగ్ దేశానికి ఆదర్శంగా నిలిచింది అని క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# పుదుచ్చేరిలో పాఠశాలలకు వేసవి సెలవులు పొడిగింపు

**యానాం, మే31(ప్రజా మంటలు):** ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పాఠశాలలకు మే 31 వరకు ఇచ్చిన వేసవి సెలవులను పొడిగించారు. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని పాఠశాలలకు వేసవి సెలవులను పొడిగించారు. ఎండలు ఎక్కువగా ఉండటంతో పాఠశాలలకు వేసవి సెలవులు పొడిగించినట్టు పుదుచ్చేరి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నమశ్శివాయం ప్రకటించారు. మంత్రి మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత తగ్గుముఖం పట్టలేదని, అందువల్ల విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని జూన్ 1వ తేదీకి బదులుగా 7వ తేదీన పాఠశాలల్ని పునఃప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబ్‌సకు విధించిన నిబంధనల్ని సడలించి, అనుమతి ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని కోరామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలుకు వస్తాయని తెలిపారు. ప్రస్తుతం పుదుచ్చేరిలో వున్న 127 ప్రభుత్వ పాఠశాలల్లో కూడా సీబీఎస్ఈ పాఠ్యాంశాన్ని అమలు పరిచేందుకు అనుమతులు లభించాయని.. అందువల్ల సీబీఎస్ఈ పాఠ్య పుస్తకాల కొనుగోలు పనులు ప్రారంభిచామని మంత్రి తెలిపారు. తొలి విడతగా కారైక్కాల్, మాహే, యానాం ప్రాంతాలకు పాఠ్యపుస్తకాలను సరఫరా చేస్తున్నామన్నారు. పాఠశాలల పునఃప్రారంభం రోజే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలను అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ఉచిత యూనిఫారం, సైకిళ్ల పంపిణీ జరిగిందని చెప్పిన మంత్రి.. ఒకటిన్నర నెలలో ల్యాప్‌టాప్‌లను కూడా అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన పథకాలన్నింటినీ ప్రభుత్వం దశల వారీగా నేరవేరుస్తుందన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, అల్పాహారం పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

# 20 కోట్లతో టిటిడి ఆలయ నిర్మాణం: వైవి

**కరీంనగర్,మే31(ప్రజా మంటలు):** జిల్లా కేంద్రంలో ఇరవై కోట్లతో టీటీడీ ఆలయానికి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి శంకుస్థాపన చేశారు. టీటీడీ ఆధ్వర్యంలో అలయం నిర్మాణం జరుగు తుందని సుబ్బారెడ్డి తెలిపారు.



తిరుమలలో ఉన్నట్లే కరీంనగర్‌లోనూ ఆలయం ఉంటుం దన్నారు. ఇక్కడ నాలుగు మాడ వీధులు ఉంటాయన్నారు. తిరుమలలో మాదిరిగా స్వామివారి కైంకర్యాలు ఉంటాయన్నారు. సీఎం కేసీఆర్ కోరిక మేరకు కరీంనగర్‌లో ఆలయ నిర్మాణం జరుగుతుందన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో వెంకన్న ఆలయం కట్టడం తమ అదృష్టమని పేర్కొన్నారు. ఆలయాలకు.. రాజకీయాలకు సంబంధం లేదని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి బండి సంజయ్ తదితరులు పాల్గగొన్నారు.

# బండిసంజయ్, కవిత ఇరువురు ఒకరినొకరు పలకరింపు

### నిజామాబాద్‌లో ఆసక్తికర సన్నివేశం

**నిజామాబాద్, మే31(ప్రజా మంటలు):** తెలంగాణ రాజకీయాల్లో నిత్యం బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఉప్పు-నిప్పులా ఉంటాయి. ఇక ఈ పార్టీల నేతలు ప్రతిరోజు ఒకరిపై మరొకరు విమర్శలకు ప్రతివిమర్శలు చేసుకుంటుంటారు. అయితే నిజామాబాద్‌లో ఆసక్తికర సన్నివేశం ఒకటి జరిగింది. ఓ ఫక్షన్‌లో బండిసంజయ్, ఎమ్మెల్సీ కవిత ఇరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు. నిత్యం విమర్శించుకునే నేతలు ఇప్పుడు ఒకరినొకరు పలకరించుకోవడంతో పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. నేతల విమర్శలు రాజకీయపరమైనవేననీ.. వ్యక్తిగతంగా ఎలాంటి విభేదాలు ఉండే అవకాశం లేదని పలువురు కార్యకర్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే గణేష్‌తో పాటు బీఆర్ఎస్ నేతలను ఎమ్మెల్సీ కవిత- బండి సంజయ్‌కి పరిచయం చేసింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య గృహప్రవేశ కార్యక్రమంలో ఈ సీన్ కనిపించింది. ఈ కార్యక్రమంలో ఇద్దరూ ఎదురెదురుగా రావడంతో ఒకరినొకరు పలకరించుకున్నారు.



అయితే అంతకు ముందు.. దేశంలో రెజ్లర్లు చేస్తున్న ఆందోళనలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మద్దతు ప్రకటించారు. రెజ్లర్లను లైంగికంగా వేధించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత కొంతకాలంగా దేశ రాజధానిలో రెజ్లర్లు వివిధ రూపాల్లో ఆందోళనలు తెలుపుతున్న కూడా కేంద్రం పట్టించుకోవడం లేదని కవిత విమర్శించారు. ఈ మేరకు ఎమ్మెల్సీ కవిత ట్విట్టర్‌లో ఈ పోస్టు చేశారు. మహిళా రెజ్లర్ల కృషి, అంకితభావం, దేశభక్తి భారతదేశం రెజ్లింగ్ ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పిందని కవిత అన్నారు. పోక్సో వంటి తీవ్రమైన అభియోగం తర్వాత కూడా నిందితుడు బహిరంగంగా బయట ఉన్నాడుని అన్నారు. బాధితులకు న్యాయం జరగాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

# ఖమ్మంలో 10కి 10 సీట్లు గెలుస్తాం....

### రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**హైదరాబాద్,మే31(ప్రజా మంటలు):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న 10 అసెంబ్లీ నియోజకవర్గాలకు 10 బీఆర్‌స్సే గెలుస్తుందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. ఇప్పుడు రాజకీయాలు చేయకుండా కలిసి పనిచేసి జిల్లాలో బీఆర్ఎస్ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. పక్కరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టు ఇప్పటి వరకు పూర్తి చేయలేదన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రారంభించిన అతిపెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పూర్తి చేసుకున్నామని.. ప్రాజెక్టు నుంచి సాగునీరు సైతం రైతులకు అందిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు కట్టడానికి కాంగ్రెస్ వాళ్లు కేసులు పెట్టి అడ్డు పడుతున్నారని విమర్శించారు. కొంత మందికి ఈ ప్రాజెక్టు కట్టడం కడుపునొప్పిగా



ఉందని .. అందుకే అడ్డుకుంటున్నారని మంత్రి అన్నారు. అధికారం ఉన్నంత కాలం డబ్బులు, అధికారం అనుభవించి ఇప్పుడు కేసీఆర్‌ను తిడుతున్నారని మండిపడ్డారు. 10కి 10 గెలుస్తామని చెబుతున్నారు.. మీరు ఆయన జేబులో ఏమైనా ఉన్నారా? అని మంత్రి పువ్వాడ ప్రశ్నించారు. తాము అరాచకం చేస్తే మీరు అసలు రోడ్ల మీద తిరగుతారా? అంటూ మంత్రి పువ్వాడ సవాల్ విసిరారు. రాబోయే రోజులు చాలా ముఖ్యమని.. పార్టీ కోసం పనిచేయాలని.. మూడోసారి తిరిగి అధికారంలోకి రావాలని సూచించారు. ఇక్కడ టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నవ్యక్తి ఓటుకు నోటు కేసులో నిందితుడని మంత్రి పువ్వాడ విమర్శించారు. ఈసారి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రావన్నారు. తనకు వడదెబ్బ తగిలిందని.. అయినా ఏమ్మడి జిల్లాలో ఉన్న 10 సీట్లకు 10 సీట్లను గెలిపించడం కోసం జిల్లా మొత్తం తిరుగతానని మంత్రి అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 150 దాకా పొగొట్టుకున్నానని.. తాను తన కుటుంబం పంచిపెట్టేదే తప్ప దాచిపెట్టుకోవడానికి తీసుకునేది ఏమీ లేదన్నారు. తనపై ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ఆరోపణలు చేస్తారని.. వాటిని నమ్మవద్దని ప్రజలకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# విమర్శకులకు అభివృద్దే మా సమాధానం

### దశాబ్ది ఉత్సవాల్లో అభివృద్ధిని గమనించండి

### విమర్శలు చేసే వాళ్లు ఇతర రాష్ట్రాల్లో అభివృద్ధి చూపాలి

### కాంగ్రెస్, బిజెపిల తీరుపై మండిపడ్డ వేముల

**నిజామాబాద్,మే31(ప్రజా మంటలు):** నిజామాబాద్ లాంటి పట్టణంలో ఐటి సెంటర్‌తో పాటు, పరిశ్రమలకు అవకాశం ఏర్పడింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే అని మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. భారీ పరిశ్రమలొచ్చి లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చాయని, పల్లె, పట్టణాలు ప్రగతి సాధించాయని అన్నారు. దశాబ్ది ఉత్సవాల వేళ తెలంగాణ ఏం సాధించిందో అని అడిగే వారికి అభివృద్ధితో సమాధానం చెబుతామని అన్నారు. దండుగన్న వ్యవసాయం పండుగైందని వివరించారు. తెలంగాణ మోడల్ దేశవ్యాప్తంగా కీర్తి గడిస్తోందని, కేసీఆర్ ప్రధానమంత్రి కావలన్నదే ప్రజల ఆకాంక్ష అని వెల్లడించారు. అప్పుడే ఆయన సారథ్యంలోనే అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు అమలవుతాయన్నారు. మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, ఏపీతో సహా అన్ని రాష్ట్రాల ప్రజలు తెలంగాణ పథకాలు అమలు చేయాలని కోరుతున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు శత్రువులన్నారు. వారి పాలనలో



ఉన్న రాష్ట్రాల్లో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పథకం చూపాలన్నారు. సంపద పెంచడం, పేదలకు పంచడమే కేసీఆర్‌కు మాత్రమే తెలుసన్నారు. దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న మోదీకి అభివృద్ధి గురించి ఏం తెలుసని అన్నారు. దేశాన్ని పోషిస్తున్న ఐదు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటైతే.. సొమ్ము రాష్ట్రాలది, సోకు మోదీది అన్నట్లుగా మారిందన్నారు. పిల్లలు తాగే పాలపైనా జీఎస్టీ విధించిన ఘనుడు మోదీ. వచ్చే ఎన్నికల్లోనూ చెడుపై మళ్లీ మంచే గెలవాలి. కేసీఆర్ హ్యాట్రిక్ గెలుపే తెలంగాణకు నిజమైన పండుగ కావాలన్నారు. అన్నిరంగాల్లో తెలంగాణ రాష్ట్రమే నంబర్ వన్ అని, సంక్షేమ పథకాలు అత్యధికం గా అమలు చేస్తున్న కేసీఆర్‌లాంటి దమ్మున్న సీఎం దేశంలోనే లేరని బిగాల అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతులకు 24 గంటల ఉచిత కరెంటొచ్చిందని, ఇంటింటికీ నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీళ్లొచ్చా యని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగుపడ్డాయని, ఆ చెరువుల్లో చేపలు పెరుగుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగొచ్చిందని, గొర్రెల సంపదతో గొల్లకురుమల వాకిళ్లు కళకళలాడుతున్నాయని వివరించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లల పెండిళ్లు జరుగుతున్నాయని తెలిపారు. ఎంపీ అర్వింద్ జిల్లాకు పట్టిన చీడ అని, కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోకుండా విమర్శలు చేయడం పనిగా పెట్టు కున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని, సమష్టిగా కృషిచేసి మూడోసారి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తేవాలని మంత్రి కోరారు. కెసిఆర్ మాత్రమే రాష్ట్రానికి, దేశానికి దిశా నిర్దేశం చేయగల నాయకుడని అన్నారు.

# నిధులు విడుదలయినా తీరని వ్యథ

### బిల్లులకు సరపడా నిధులు రాని వైనం

### సర్పంచుల సమస్యలపై తొలగని ఆందోళన

**హైదరాబాద్,మే31(ప్రజా మంటలు):** స్థానిక సంస్థల ఆర్థిక పరిపుష్టి కోసం కేంద్ర ప్రభుత్వం నెలనెలా నిధులు విడుదల చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వాటిని నేరుగా ఇవ్వడం లేదు. దీంతో సర్పంచులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఫలితంగా అప్పులు తెచ్చిన సర్పంచులు ఇప్పుడు డబ్బుల కోసం ట్రెజరీల చుట్టూ తిరుగుతున్నారు. ఇటీవల ప్రభుత్వం 900 కోట్లకు పైగానే విడుదల చేసింది. అయితే అవి ఏ మూలకు సరిపోవన్న భావన ఉంది. దీంతో బిల్లుల కోసం సర్పంచ్‌లు ప్రతి రోజు ట్రెజరీల చుట్టూ ప్రదక్షణలు చేస్తుండటం జిల్లాలో సర్వసాధారణంగా మారింది. పంచాయతీలపై అదనపు భారాన్ని మోపటంపై 90శాతం సర్పంచ్‌లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లాల్లో దాదాపుగా సర్పంచ్‌లంతా అధికార పార్టీకి చెందినవారే ఉన్నారు. ప్రస్తుతం వీరంతా కూడా ప్రభుత్వం నుంచి బిల్లుల చెల్లింపు కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లులను చెల్లించే పరిస్థితి లేదని చెప్పి నిలిపి వేయటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నా యంటున్నారు. పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు రాక సర్పంచ్‌లు తలలు పట్టుకుంటున్నారు. కొన్ని నెలలుగా ప్రభుత్వం నుంచి ట్రెజరీకి నిధులు జమ కాకపోవడంతో లక్షల కొద్ది ఖర్చు చేసిన సర్పంచ్‌లు బిల్లులు రాబట్టుకునేందుకు నానా పాట్లు



పడుతున్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించి చెల్లించాల్సిన బిల్లులు రాకపోవటంతో పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు స్తంభించి పోయాయి. రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నిండుకుందన్న వార్తల నేపథ్యంలో ఇప్పటికే వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులకు జీతాలు నిలిచి పోయాయి. ఈ పరిస్థితుల్లో అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపులు పక్రియ ఇప్పట్లో పూర్తి అయ్యే అవకాశాలు కన్పించటం లేదు. ఒక పంచాయతీలదే కాకుండా ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, నీటి పారుదల శాఖ, రూర్బన్ వంటి వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు కూడా కోట్ల రూపాయిలు మేర పెండింగ్‌లో ఉన్నాయి. దానికి తోడు ప్రస్తుతం వానాకాలం సాగు పనులు మొదలవుతున్న దృష్ట్యా రైతు బంధు పెట్టుబడి రాయితీ కూడా రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. ప్రభుత్వ వైఖరిపట్ల అధికార పార్టీ సర్పంచిల్లో తీవ్ర వ్యతిరేకత పెరుగుతోంది.నిధుల లేమితో పాటు, అప్పుల కారణంగా గ్రామాల్లో పనులను ఎలా చేపట్టాలన్న దానిపై సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రుణాల క్లియర్ కోసం కొంత మొత్తం ఇటీవల విడుదల చేశారు. అయినా పూర్తి స్థాయిలో అప్పులు పూడ్చలేని పరిస్థితి ఉంది. ఇప్పట్లో పెండింగ్ బిల్లులను చెల్లించే పరిస్థితి ఉండక పోవచ్చని కొందరు సర్పంచ్‌లు అంచనా వేస్తున్నారు. బిల్లులు పూర్తిగా రాకపోవటంతో అంతా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి బిల్లులు విడుదల చేస్తే బాగుటుంది. ప్రతి నెల నిధులు విడుదల జరిగితే అభివృద్ధి పనులు చేసేందుకు వీలు ఉంటుంది. ఉన్నతాధికారులు స్పందించి ప్రతి నెల బిల్లులు వచ్చేట్టు చూడాలని వీరు కోరుతున్నారు.

# బిజెపి ఓటమికి మూడు పార్టీల కుట్రలు

### దమ్ముంటే అన్ని స్థానాల్లో ఎంఐఎం పోటీ చేయాలి

### బిఆర్ఎస్ స్టీరింగ్ ఎంఐఎం చేతుల్లోనే ఉంది

### కరీంనగర్‌లో ఎంపి బండి సంజయ్ విమర్శలు

**కరీంనగర్,మే31(ప్రజా మంటలు):** బీఆర్ఎస్‌కు అండగా ఎంఐఎం ఉందని, బీఆర్ఎస్ కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలోనే ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఎంఐఎం పార్టీకి హైదరాబాద్ మినహా ఎక్కడా పోటీ చేసే దమ్ము లేదన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి ఎంఐఎం కొమ్ముకాస్తుందని ఆరోపించారు. ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ స్పందించారు. ముస్లింలను ఓటు బ్యాంకుగా మార్చి.. వారి జీవితాలను ఎంఐఎం పార్టీ నాశనం చేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీని పెద్దగా చేయాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీని ఓడించేందుకు మూడు పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎంఐఎం ఒక్కటవుతున్నాయని ఆరోపించారు. పాతబస్తీని ఎంఐఎం పార్టీ ఎందుకు అభివృద్ధి చేయలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. అన్ని పార్టీలతో ఎంఐఎం కలిసి పనిచేసినా.. ఓల్డ్ సిటీని ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. ఇప్పటికీ అక్కడ ఒక్క కంపెనీ కూడా ఎందుకు రాలేదన్నారు. కుటుంబ సభ్యుల ఆస్తులను పెంచుకోవడం, కాపాడుకోవడమే ఎంపీ అసదుద్దీన్ లక్ష్యమని ఆరోపించారు. దమ్ముంటే అన్ని చోట్ల ఎంఐఎం పోటీ చేయాలని



సవాల్ విసిరారు. దారుస్సలాంలో కూర్చుని మాట్లాడటం కాదని, దమ్ముంటే ఎన్నికల్లో పోటీ చేసి సత్తా నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. తన తమ్ముడు అక్బరుద్దీన్ గతంలో హిందువులపై చేసిన వ్యాఖ్యలపై ఎంపీ అసదుద్దీన్ స్పందించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎంత శక్తివంతంగా ఉందో అసదుద్దీన్ వ్యాఖ్యలతోనే స్పష్టమైందన్నారు. కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణ శంకుస్థాపనకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ హాజరయ్యారు. కరీంనగర్ లో టీటీడీ ఆలయం నిర్మించడం సంతోషకరమన్నారు. హిందూ ధర్మరక్షణకు టీటీడీ ఎన్నో మంచి కార్యాలు చేస్తోందన్నారు. కరీంనగర్ లో ఆలయం నిర్మించడం వల్ల తిరుపతికి వెళ్లలేని పేద భక్తులు ఇక్కడే స్వామివారిని దర్శించుకోవచ్చన్నారు. భవిష్యత్తులో తన యాత్ర గురించి పార్టీలో అందరూ కలిసి కూర్చుని నిర్ణయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూముస్లిం సమాజం ఎంఐఎంను చీదరించుకుంటోంది. నీ తమ్ముని మాటలపై స్పందించు అసద్. నీ ఆస్పత్రిలో పని చేసే వ్యక్తి ఉగ్రవాద సంస్థకు నాయకుడు. నీకు దమ్ముంటే.. మొగాళ్లు అయితే.. పోటీ చెయ్.. మేం సింగిల్‌గా వస్తాం. అమిత్ షా ఇల్లు పేల్చాలని ఎంఐఎం నేతలు చెప్తారేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. పార్టీలో చర్చించి పాదయాత్రపై నిర్ణయం తీసుకుంటామన్నారు. బస్సు యాత్రనా.. పాదయాత్రనా చర్చిస్తామని బండి సంజయ్ వెల్లడించారు.

# పోతారం ఎత్తిపోతలపై ఆందోళన

### నిర్మాణంపై అస్పష్టతతో విమర్శలు

**పెద్దపల్లి,మే31 (ప్రజా మంటలు):** సుందిళ్ల వద్ద గల పార్వతి బ్యారేజీ నీటిని ఎత్తిపోసేందుకు పోతారం ఎత్తిపోతల పథకాన్ని చేపడుతామని ప్రభుత్వం పేర్కొన్నది. ప్రాజెక్టు పూర్తయి రెండేళ్లు కావస్తున్నా.. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయి రెండేళ్లు గడుస్తున్నా కూడా ప్రభుత్వం పోతారం ఎత్తిపోతల పథకం ఊసెత్తడంలేదు. ఈ పథకాన్ని చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని 'పోతారం ఎత్తిపోతల సాధన సమితి' పేరిట పలు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిం చారు. గతంలో మంథని నుంచి పెద్దఎత్తున రైతులు ట్రాక్టర్లలో పెద్దపల్లి కలెక్టరేట్ వరకు ర్యాలీగా తరలివచ్చి ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గోదావరి నదికి ఇరువైపులా ఎత్తిపోతల పథకాలను నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇటీవల మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజక వర్గానికి సాగు నీరందించేందుకు నిధులను మంజూరు చేసిన ప్రభుత్వం పోతారం ఎత్తిపోతలకు ఇంకా నిధులు మంజూరు చేయలేదు. దీంతో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ నిధుల మంజూరు కోసం ప్రభుత్వంపై తీవ్రంగా ఒత్తిడి తీసుకవచ్చారు. మంత్రి కేటీఆర్‌తో పాటు పలువురిని ఆయన కలిశారు. ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలను వేగంగా రూపొందించేలా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై ఒత్తిడి తీసుకరావడంతో కొద్దిరోజుల క్రితం అంచనాలను తయారుచేశారు. మంథని ప్రాంతంలోని ఎస్సారెస్పీ డి-83 కింద గల 22 వేల ఎకరాల భూములను స్థిరీకరించడంతో పాటు కొత్తగా మరో 8 వేల ఎకరాల భూములకు సాగునీటిని అందించేందుకు 320కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధంచేసి ప్రభుత్వానికి అందజేశారు. దీనిని పరిశీలించిన ఉన్నతాధికారులు అందులో కొన్ని చేర్పులు, మార్పులను చేయాలని సూచించడంతో ఆ పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఒక మెయిన్ పంప్‌హౌస్‌తో పాటు కొన్ని చిన్నచిన్న పంపులు, పైపులైన్ల ద్వారా ఎస్సారెస్పీ కాలువలకు అనుసంధానం చేసే విధంగా ప్రణాళికలు రూపొందించారు. దీంతో పోతారం ఎత్తిపోతల పథకానికి అడుగులు పడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా మంథని ప్రాంత భూములకు సాగునీటిని అందించేందుకు ఈ పథకాన్ని ప్రతిపాదించారు. కొన్ని రోజులుగా ఈ పథకాన్ని చేపట్టి మంథని ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా పెద్దపల్లి జిల్లాలో గోదావరి నదిపై సిరిపురం సమీపంలో సరస్వతి పంప్‌హౌస్, పార్వతి బ్యారేజీని నిర్మించారు. అలాగే అంతర్గాం మండలం గోలివాడ వద్ద పార్వతి పంప్‌హౌస్‌ను నిర్మించారు. మేడిగడ్డ నుంచి సరస్వతి(అన్నారం) బ్యారేజీలోకి, అక్కడి నుంచి పార్వతి(సుందిళ్ల) బ్యారేజీలోకి, అక్కడినుంచి శ్రీపాద ఎల్లంపల్లి బ్యారేజీలోకి నీటిని ఎత్తిపోసేందుకు మూడు బ్యారేజీలు, మూడు పంప్‌హౌస్‌లను నిర్మించారు. ధర్మారం మండలం నందిమేడారం వద్ద చెరువు సామర్థ్యాన్ని పెంచడంతో పాటు అండర్ టన్నెల్ల నిర్మాణం, అందులోనే పంప్‌హౌస్, సబ్‌స్టేషన్‌ను నిర్మించారు. బ్యారేజీలు, పంప్‌హౌస్‌లు, కాలువలకు తమ భూములను త్యాగం చేసిన ఈప్రాంత రైతుల భూములకు కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్క నీటిని ఇవ్వడం లేదు. ప్రాజెక్టు డీపీఆర్‌లో మాత్రం మంథని ప్రాంతంలోని మంథని, రామగిరి, కమాన్‌పూర్, ముత్తారం మండలాల్లోని భూములకు 30 వేల ఎకరాల భూములకు సాగునీటిని అందిస్తామని పేర్కొన్నారు. ఈ విషయమై పోతారం ఎత్తిపోతల పథకంపై అంచనాలను రూపొందించి పది రోజుల క్రితమే ప్రభుత్వానికి సమర్పించారు.

# తెలంగాణ తల్లి మనసులోని మాట.... విందామా?



గా దినం బాట పొంటి నడుచుకుంట పోతువుంటే ఒక చెట్టు కింద పెద్ద వయసున్న మహిళ కూర్చొని ఉండటం గమనించాను. లోలోపల బాధపడుతూ విచారంగా కనిపించింది. ఆమె రూపం, ఠీవిని బట్టి తెలంగాణ తల్లి అని గుర్తుపట్టాను.ఒంటరిగా ఉండటం చూసి ఒకింత ఆశ్చర్యం వేసింది. విషయం కన్కుందామని మాటలు కలిపాను. తను చెప్పడం మొదలుపెట్టింది. ఏమీ జేయాలే బిడ్డా ఇంట్లో ప్రశాంతత లేదు.మనసుకు పడుతలేదు. పొద్దునలేస్తే ఒకటే పంచాయతీ.అధికారం కోసం అన్నదమ్ములు నాకంటే నాకని కొట్లాడుచున్నారు. ఐదులక్షల కోట్ల అప్పుచేసి పెద్దోడు ఇంటిని ఆగం చేసిండని గోల గోల చేస్తున్నారు. అప్పుల సంగతి తెలిసిన కాడినించి నాకు గుండెలో దడ పుడుతుంది. ఇగురం చేస్తుండని మురిసినగానీ గింత పని అయితదని అనుకోలేదు. పెత్తనం చేసేటోనిమీద అసూయతో అంటున్నారని అనుకున్నాగాని రాను రాను నాకు అన్ని సంగతులు తెలుస్తున్నవి. ఉద్యోగులకు జీతాలు టైంకు ఇవ్వడంలేదట. నిరుద్యోగులు సచ్చినా పట్టించుకునుట లేదట.కొలువులు నింపుడు తక్కువ నిందలు వేసుడు ఎక్కువైందని పిల్లలు చెబుతున్నారు. పథకాలకు డబ్బులు సకాలములో ఇస్తలేరట.సర్పంచులు చావబట్టిరి. రోజూ ఎందరెందరో వచ్చి గలుమకాడ గదవ పట్టుకొని బతిమిలాడుచున్నారు. బామాడుచున్నారు.ఇన్ని తిప్పలు రావడానికి కారణం కాళేశ్వరం అని కొందరు అంటుంటే ఇంకొందరు ఉన్నవి కూల గొట్టుడు అవసరం లేనివి కొత్తగ కట్టుడు ఇంకా చాలా చాలా ఉన్నవని చెబుతున్నారు. ఒకప్పుడు ప్రభుత్వాలు పనిజేసుకొని బతుకుతరని ప్రజలకు భూములు పట్టాచేసి పంచేటోల్లు. మరి ఇప్పుడు భూములు అన్ని గుంజుడు విలువైన వాటిని అమ్ముడు చేస్తున్నారు. ఇవన్నీ నా నోటితో చెప్పాలంటే మస్తు బాధ అయుతుంది. తెలంగాణ కోసం గా పిల్లలు ఎంతగానో కొట్లాడితే గిట్ల జేసింఁడు. వందల ఎకరాలతో ఫాంహౌస్ లంట. ఏనాడైనా విన్నామా ఇది. భూస్వామ్య వ్యవస్థ మళ్ళీ పురుడుపోసుకుంటు అడ్డూ అదుపు లేని దోపిడీ వైపు తెలంగాణ పయనిస్తున్న తీరు నా మనసులో కల్లోలం రేపుతుంది. మంచి పనుల లిస్టు అని పాలకులు చెబుతుంటే వచ్చే సంతోషం సగం సగమే ఉంది. జరుగుచున్న వాటిని తలుచుకుంటే అది కూడా అవిరి అవుతుంది. ధనిక రాష్ట్రమని నమ్మించి కళ్ళకు గంతలు కట్టి ఏదేదో చేశారు. తీరా చూస్తే డీజే కాడ చెంగ చెంగ ఎగిరినోడు తెల్లారి లేవడన్నట్లు అయిపోయింది పరిస్థితి. ట్రెజరీ డిపార్టుమెంటులో బిల్లుల పెండింగ్ అంశం తెలంగాణలోని ప్రతి కుటుంబాన్ని ప్రభావితం చేస్తుంది.ప్రతి వంటింట్లో చర్చ జరుగుచున్నది. ప్రతి ఇంటిలో నిట్టూర్పులు ఏర్పడినవి. అందుకే నాకు ఇప్పుడు చెప్పారాని దుఃఖం కలుగుతుంది. అయిందేదో అయిపోయింది. ఇప్పుడు ఎట్లా తేరుకుందాము బిడ్డా అని మిగతా కొడుకులను అడుగు దామంటే నిమ్మలంగా ఉండరైరి. రేవంతు కేమో రేషం ఎక్కువ. బండికి ఆశ ఎక్కువ. ఆర్పికి ఆరాటం ఎక్కువాయే. ఎవరూ నా మాట వినరైరి. అందుకే గిట్ల చెట్టుకింద కూర్చున్న. తెలంగాణ అప్పుల గండం నుండి ఎట్లా బయట పడుతది అనే రంది ఎక్కువ అయింది.వీళ్ళ దగ్గర ఏమైనా మంచి ఆలోచనలు ఉన్నాయా అని తెలుసుకుంట.ఉపాయంతో మెలగాలని చెబుతా. ఏది ఏమైనా ఈ సారి మాత్రం అధికారం మారుస్తా బిడ్డ. అరవై యేండ్ల నుండి గోసపడుచున్నారని నవ యువకులు ప్రాణాలు విడువొద్దని డిల్లీలో ఉన్న గా సోనియమ్మ తెలంగాణ రాష్ట్రం డిక్లేర్ చేసింది. నీ ఇల్లు చక్కదిద్దుకో అని నాకు చెప్పింది. గా తల్లికి కృతజ్ఞత చెప్పి ఆమె చేసిన గొప్ప మేలును మరచిపోకుండా ఉండాలని ఎన్నోసార్లు అనుకున్న. ఇంతలోనే తొండి జరిగింది బిడ్డా. కొట్లాడింది నేనే తెచ్చింది నేనే అని మొండికేసింఁడు. ఇచ్చేటోల్లు లేకపోతే ఎంత కొట్లాడిన ఫలితం ఉండదు కదా బిడ్డా. అర్థం చేసుకుంటలేరు. చిన్న సాయానికే పది సార్లు కృతజ్ఞత చెప్పే మనం గా అమ్మ రాష్ట్ర మిచ్చి పెద్ద ఉపకారం చేస్తే అది మరచిపోయి నటించడం బాగా లేదు కొడుకా. ఏనాటికైనా మంచి రోజులు రావా అని ఎదురుచూస్తున్న.ఇగ ఇప్పుడు ఆ సమయం వచ్చినట్లే అనిపిస్తుంది. నిజం దాచేస్తే దాగదు కదా కొడుకా. ప్రజలు తెలివిగలవారు. అవకాశం వచ్చినప్పుడు మంచిగనే అరుసుకుంటరు. మొండిగ పోతే మొదటికే మోసం వస్తదని తెలిసేలా చేయుటకు యువకులు సిద్ధంగా ఉన్నారు. తొమ్మిదేండ్ల పాలనలో తెలంగాణా భవన్ గేట్ ను కూడా ముట్టుకోనివ్వని తీరును అంతా లోకం చూసింది. గింత అవమానం గతంలో కూడా చవిచూడలేదని గుర్తు చేసుకుంటున్నారు. అందరినీ శత్రువులుగా చేసుకుంటే మంచి జరుగదు కొడుకా అని ఎంత చెప్పినా వినలేదు. ఫలితం అనుభవించక తప్పదు కదా. మొన్నటి దాకనే కొట్లాడి కొట్లాడి యాష్టపడ్డరు. ఊకే ఏమీ పోరాడుతరు. సప్పుడు జెయ్యకుండ ఓట్లతోని తిరుగుబాటు జేసి అధికార పీఠాన్ని తలకిందులు చేస్తే ఖతం అని సైలెంటుగా చూస్తున్నారు. గప్పుడే గీ పంచాయతీ ఆగేటట్లు ఉంది. అధికారం ఎవరికి ఇవ్వాలనే అంశంలో తీర్పును ప్రజలు ఇప్పటికే రిజర్వ్ చేసి పెట్టుకున్నారు. మొన్న జరిగిన కర్ణాటక ఓట్ల ముచ్చట తెలిసి దేశమంతా సంబరపడ్డది. నియంతృత్వం అవినీతి ఎల్లకాలం సాగదని రుజువైంది. తెలంగాణ ఇచ్చుటకు గా డిల్లీలో ఉన్న తల్లి ఎంత కష్టపడింది ఎంత మదన పడింది యాది మరువకుంఁడ్రి. తల్లిని చంపి పిల్లను బతికించింఁడ్రు అనే వారి మాటలు విని వినట్లే ఉండండి. ఓర్వలేని తనంతో ఎవరో ఏదో అంటుంటారు.అవి అన్ని పట్టించుకోవద్దు. అంతా మంచే జరిగింది. తల్లి పిల్ల క్షేమంగానే ఉన్నారు. వారిని గౌరవంగా ప్రేమగా సాదుకుంటే ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిరుస్తుంది. ఇగ ఉంటా బిడ్డ. నీతోముచ్చట పెట్టి ఇప్పటికే చాలా సేపు అయింది. మనసులో ఉన్న బరువంతా దిగినట్లు అయింది. అందరు సల్లంగ ఉండాలే. ఈ తల్లి ఆవేదనను అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను. ఉంటా మరి.



- జోగు అంజయ్య
జనగామ
8008957480

# అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినము కరపత్ర ఆవిష్కరణ

**జగిత్యాల మే 31 (ప్రజామంటలు):** పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, తౌటు రామచంద్రం రూపొందించిన, అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం కరపత్రాలను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ బుధవారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... పొగాకు మరియు పొగాకుతో తయారు చేయబడిన వస్తువులు వాడడం వలన అనేకమైన ఆరోగ్య సమస్యలు ముఖ్యంగా నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, లాంటి అనేక రోగాలకు ప్రజానీకం బలవుతున్నారని, దీన్ని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అన్నారు. కరపత్ర రచయిత తవు టు రామచంద్రం మాట్లాడుతూ.... బహిరంగ ప్రదేశాలలో ధూమపానం నిషేధించి ,దశాబ్ద కాలం దాటి పోయినా ఇంతవరకు సంపూర్ణ అమలుకు నోచుకోకపోవడం శోచనీయమని, లక్షలాది మంది అకాల మరణాలకు ఈ పొగాకు అలవాటే మూల కారణమని స్కాట్లాండ్కు చెందిన ధూమపాన నిర్మూలన సంస్థ మెడికల్ డైరెక్టర్ కొన్ని ఏళ్ళ క్రితమే తేల్చి చెప్పారని, పొగాకును నియంత్రించకుంటే ,ఏటా కోటికి పైగా ప్రాణాలు గాల్లో కలుస్తాయని భారత్ లోని ప్రజారోగ్య ఫౌండేషన్ సంస్థ హెచ్చరించిందని. పొగ తాగేవారిని గుండె జబ్బులు, క్షయ, అంధత్వం, వృంధత్వం, క్యాన్సర్, వంటి మహమ్మార్లు ముకుమ్మడిగా చుట్టుముడుతున్నాయని పరిశోధనలు తెలియజేస్తున్నాయని, తవుటు రామచంద్రం అభిప్రాయపడ్డారు. పొగాకును నిర్మూలించకపోతే ఏటా కోటి ప్రాణాలు గాల్లో కలుస్తాయని, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ఓ) ఏనాడో హెచ్చరించింది. పొగాకు నిషేధాన్నిప్రభుత్వాలు కచ్చితంగా అమలు చేయకపోవడం వల్ల ఈ దుస్థితి దాపురించిదని, తవుటు రామచంద్రం ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ ధూమపానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, తౌటు రామచంద్రం, ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈనాటి కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సుమన్ రావు, డాక్టర్ ధనుంజయ్, అశోక్ రావు, పాల్తెపు శంకర్, గట్ల చంద్రయ్య, నవదుర్గ సేవా సమితి సభ్యులు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 2న వారాసిగూడ పోలీస్ ఠాణా ఓపెనింగ్

### సీఐ, నలుగురు ఎస్.ఐ.ల నియామకం

### కమ్యూనిటీ హాల్ లో అదేరోజు వార్డు కార్యాలయం ప్రారంభం

**సికింద్రాబాద్ మే 31 (ప్రజామంటలు):** వారాసిగూడ కొత్త పోలీస్ స్టేషన్ ను జూన్ 2న ప్రారంభించేందుకు అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్తగా ఏర్పాటు కానున్న వారాసిగూడ పోలీస్ స్టేషన్ కు ఇప్పటికే ఒక సీఐ, నలుగురు ఎస్ఐలు నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్ లో ప్రారంభం కానున్న పోలీస్ స్టేషన్ కు సీ.ఐ., నలుగురు ఎస్.ఐ. లను నియమించారు. సి.ఐ. గా శంకర్, నలుగురు ఎస్.ఐ. లు ఎన్. నాగరాణి, ఆర్. ప్రకాశ్ రెడ్డి, టి. సుధాకర్, పి. సునీత లను వారాసిగూడ పీఎస్ కు కేటాయించారు. ఇప్పటికే బౌద్ధ నగర్ కమ్యూనిటీ హాల్ రెండో ఫ్లోర్ లో చిలకలగూడ డివిజన్ ఏసీపీ కార్యాలయం నడుస్తోంది. ఫస్ట్ ఫ్లోర్ లోని ఒంటరి మహిళల షెల్టర్ ను ఇటీవల ఖాళీ చేయించి ఇందులోనే పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తున్నారు.




**అదేరోజు వార్డు కార్యాలయం ప్రారంభించడానికి సన్నాహాలు...**

బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లో జీహెచ్ఎమ్సీ వార్డు కార్యాలయాన్ని జూన్ 2 న ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు ఫర్నీచర్, క్యాబినెట్లను ఏర్పాటు చేస్తున్నారు. వార్డు కార్యాలయంలోనే డివిజన్ కు సంబందించిన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జూన్ 2 న డివిజన్ లోని పలుచోట్ల పతాకావిష్కరణ, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

# వాసవి పురస్కార్ 2023 అవార్డుల ప్రదానం

**జనగామ మే 31 (ప్రజామంటలు):** వాసవి క్లబ్ గాలక్సీ, వాసవి వనిత క్లబ్ గాలక్సీ జనగామ సంయుక్త అధ్వ ర్యంలో పదవ తరగతి ఫలితాలలో 9 జిపిఎ, ఇంటర్మీడియట్ లో 90% మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు వాసవి పురస్కార్ అవార్డు ప్రధానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా



జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు పజ్జూరి గోపయ్య పాల్గొని 22 మంది విద్యార్థులకు వాసవీ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రాము మాట్లాడుతూ.... చదువంటే కేవలం మార్కులే కాదని సమగ్ర మూర్తిమత్వ వికాసమే చదువుయొక్క పరమార్ధం అని, పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిదడంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకం అని విద్యార్థులు ఒక ఉన్నత లక్ష్యం ఏర్పర్చుకొని ఆలక్ష్య సాధనకు చక్కటి ప్రణాళిక ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకొని భారతదేశం గర్వించదగ్గ మంచి పౌరులుగా ఎదగాలని ఆశీర్వదించారు. పజ్జూరి గోపయ్య మాట్లాడుతూ.... వైశ్యులు అంటే కేవలం వ్యాపార రంగంలోనే కాదు అన్ని రంగాలలో క్షుడా రాణించగలరు అని బాగా చదివి నిర్ధుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్లు తోట రాజు, నర్సింహారావు, వాసవి క్లబ్ గాలక్సీ జనగామ అధ్యక్షులు ఐత శ్రీకాంత్, కార్యదర్శి తోడుపునూరి ప్రసాద్, కోశాధికారి బుస్స పాండు వాసవి వనిత క్లబ్ గాలక్సీ జనగామ అధ్యక్షులు తొడుపునూరి కవిత కార్యదర్శి కలకుంట్ల అన్నపూర్ణ, కోశాధికారి వంగపల్లి వనిత ప్రాజెక్ట్ చైర్మెన్ కళావతి కాసాల సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఇంతా చక్కటి కార్యక్రమం నిర్వహిచినందుకు క్లబ్ లను డిస్టక్ట్ వి 105



గవర్నర్ మానేపల్లి రామారావు, రీజియన్ చైర్మన్ మహంకాళి ఉమా మహేశ్వర్, జోన్ చైర్మన్ గందె వేణు అభినందించారు.



## మనస్థాపంతో హైదరాబాద్‌లో సేల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్య

**కోరుట్ల/ కథలాపూర్ మే 31 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో హీరో షో రూమ్ యజమాని సబ్బాని నరేష్ హైదరాబాద్ లో సేల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే మెట్ పల్లి పట్టణంలో చైతన్య నగర్ చెందిన సబ్బాని నరేష్ కథలాపూర్ మండల కేంద్రంలో గత కొద్దికాలంలో హీరో షోరూం నడుపుతున్నాడు. తన వద్ద కొంతకాలాంగ పనిచేస్తున్న ప్రతాప్, హీరో షోరూం నడుపుతున్న సబ్బాని నరేష్ కు నమ్మకంగా ఉండేవాడు.ఈ క్రమంలోనే ప్రతాప్ నరేష్ తో మనం వ్యాపారాన్ని పెంచుకోవాలంటే తనకు వచ్చిన ఆలోచనతో భవాని ఎంటర్ ప్రైజెస్ పేరుతో వాహనాల లక్కీ డ్రా ప్రారంభిద్దామని తెలిపాడు. దానికి నరేష్ ఒప్పుకోవడంతో స్కీం ప్రారంభించారు. ఆ తర్వాత ప్రతాప్ తనకు రోజు డబ్బులు ఎన్ని వచ్చాయో చూసుకోవాలంటే స్కీమ్ బ్యాంకు ఖాతా ను తన పేరు మీదకు మార్చాలని దీనితో నమ్మకంతో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో ఖాతా తీసానని కానీ స్కీం పేరుతో ప్రతాప్ కోటి 90 లక్షల రూపాయలు బాధితుల వద్ద తీసుకొని నరేష్ ను, స్కీం లో డబ్బులు కట్టిన బాధితులను మోసం చేశాడని నరేష్ సెల్ఫీ వీడియోలో తన బాధంతా తెలిపి ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రతాప్ గత కొద్ది కాలంగ స్కీం డబ్బుల విషయంలో నరేష్ ను వేదిస్తున్నాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## హజ్ యాత్రికుల వాక్సినేషన్ కార్యక్రమం

### ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల మే 31 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ ఖిలా గడ్డ ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో హజ్ యాత్రికులకు వాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొనీ వాక్సినేషన్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రారంభించి మాట్లాడుతూ.... రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి





జరుగుతోంది. జగిత్యాల పట్టణంలో 1 కోటి 40 లక్షల రూపాయలను మజీద్‌లకు నిధులు కేటాయించడం జరిగింది. పట్టణంలో అన్ని దేవాలయాలకు సైతం నిదులు కేటాయించి అన్ని కుల, మతాల అభివృద్ధికి కృషి. ఉర్దూ ఘర్ ను 20 లక్షలతో అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ శ్రీదర్, ముస్లిం కమిటీ అధ్యక్షులు యంఏ బారి, కో ఆప్షన్ రియాజ్ మామ, మాజీ ముస్లిం కమిటీ అధ్యక్షులు రియాజ్ ఖాన్, నాయకులు జమీల్, ముకీం, సోహెల్, అహమ్మద్, నవీద్, అదిల్ పటేల్, పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, ఖాలిద్ ఖాన్, ఫిరోజ్, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 40 కీలక అంశాలతో మే -2023 మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**జగిత్యాల మే 31 (ప్రజామంటలు):** జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘ అద్యక్షులు గోలి శ్రీనివాస్ అధ్యక్షతన మే -2023 మాసము కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశములో చైర్ పర్సన్ మాట్లాడుతూ.... జగిత్యాల పట్టణములో గతములో కంటే చాల అభివృద్ధి పనులు చేసుకున్నామని తెలుపుతూ, పట్టణ అభివృద్దే ప్రధాన ధ్యేయమనే ఉద్దేశ్యముతో జగిత్యాల పట్టణము లోని అన్ని వార్డుల యందు అభివృద్ధి పనుల నిమిత్తము మునిసిపల్ జనరల్ ఫండ్ నిధులు రూ.635.95 కోట్ల నిధులు మరియు



పట్టణ ప్రగతి నిధులు రూ.70.00 లక్షలు కేటాయించడము జరిగినది. తెలంగాణ రాష్ట్రము ఏర్పడి జూన్ 2 వ తేది వరకు 10 సంవత్సరములు పూర్తీ అయిన సందర్భముగా జగిత్యాల పురపాక సంఘం ఆద్వర్యములో పట్టణములో తేది: 02-06-2023 నుండి 22-06-2023 వరకు 21 రోజుల పాటు “దశాబ్ది ఉత్సవాలు” రోజు వారిగా నిర్దిష్ట కార్యక్రమాలతో ఘనంగా ఏర్పాట్లు చేయుటకు రూ.15.00 లక్షలు, స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమములో భాగంగా అన్ని వార్డులలో ఆర్ఆర్ఆర్ సెంటర్లు ఏర్పాటు చేయుట మరియు మొదలగు ఇంటి ఇంటి కార్యక్రమముల నిర్వాహణ, ప్రజలకు అవగాహన కార్యక్రమములు ఏర్పాటు చేయుటకు రూ.2.50 లక్షలు, త్వరలో బక్రీదు పండుగ సందర్భముగా ఏర్పాట్లు చేయుటకు రూ.6.85 లక్షలు, త్రాగు నీరు కు సంబందించిన క్లోరిన్ గ్యాస్, ఆలం మరియు బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయుటకు రూ.15 లక్షలు, 15 వ ఫైనాన్సు నిదులచే ఎస్‌డబల్యూఎం క్రింద పారిశుద్ధ్య మేంటనేన్సు నిమిత్తము రూ.40 లక్షలు కేటాయించడము జరిగినది. ఈ సమావేశములో (40) అజెండా అంశములు ప్రవేశ పెట్టగా కౌన్సిల్ ఆమోదము తెలిపినది. పలువురు గౌరవ సభ్యులు పలు సమస్యలను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకరాగా అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించడము జరిగినది. ఈ సమావేశములో గౌరవ కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ కమీషనర్ బి. నరేష్, మునిసిపల్ ఇంజనీర్ జె. రాజేశ్వర్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు శరణ్ తేజ, అనిల్, టి.పి.ఎస్. తెజశ్విని, సానిటరీ ఇన్స్ పెక్టర్ బాల యెల్లం, జె.ఏ.ఓ. గణేష్, మునిసిపల్ అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## చింతామణి చెరువు వద్ద శ్రమదానం

**ధర్మపురి మే 31 (ప్రజా అమంతలు):** ధర్మపురిలోని చింతామణి చెరువు వద్ద మున్సిపల్ చైర్పర్సన్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమము చేశారు. కౌన్సిల్ సభ్యులు, గౌరవ కో ఆప్షన్ సభ్యులు, డిసిసి చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యో రాజేష్, మున్సిపల్ కమిషనర్, ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లిలో పొగాకు వ్యతిరేక దినోత్సవం

**భీమదేవరపల్లి , మే 31(ప్రజా మంటలు):** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య,ఆరోగ్య శాఖ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంగర ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సంధర్బంగా డాక్టర్ రెహమాన్, డాక్టర్ శ్రీనాధ్ మాట్లాడుతూ ప్రపంచ



పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని 1987లో ప్రారంభించారని పొగాకు ఉత్పత్తుల వాడకం మూలంగా క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని, ధూమపానం ఆరోగ్యానికి హానికరమని, పొగాకు ఉత్పత్తులను వాడి ఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేయడం వలన పర్యావరణానికి ముప్పు అని ఆయన తెలిపారు. కోత్ప చట్టము 2003 ప్రకారంగా బహిరంగ ప్రదేశాలలో పొగ త్రాగడం చట్ట విరుద్ధమని 18 సంవత్సరాల లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులను విక్రయించకూడదని పేర్కొన్నారు. పొగాకు వల్ల రక్త నాళాలు సంకోచించి, తాత్కాలికంగా రక్తపోటు పెరిగే ప్రమాదం ఉంది. తక్కువ నికొటిన్ గల సిగరేట్లు, చుట్టలు, బీడీలు కూడా ప్రమాదకరమని కాగా పొగాకు మానేసిన ఐదేళ్లకు గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని సిగరేట్లు మానలేని వారు నికొటిన్ ప్యాచ్‌లు వాడితే ప్రయోజనం ఉంటుందని పొగాకు ఊపిరితిత్తులపై నేరుగా ప్రభావం చూపిస్తుందని దీని వల్ల దీర్ఘకాల లంగ్స్ సమస్య సీవోపీడీకి (క్రానిక్ అబ్‌స్ట్రక్టిన్ పల్మానరీ డిసీజ్)కు దారి తీయవచ్చని,అలాగే పొగాకు పొగలోని నికొటిన్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు దారితీస్తుందని పొగతాగే మగవారి వీర్యంలోకి నికొటిన్ చేరుకుంటుందని దీని మూలంగా శుక్ర కణాలు దెబ్బతిని, సంతానంపై ప్రభావం చూపుతాయని ఆడవారు సిగరెటు తాగినట్లయితే వారు గర్భం దాల్చాక పిండం ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని ఇది మనలోని రోగనిరోధక శక్తిని బలహీన పరుస్తుందని అనంతరము పొగాకు ఉత్పత్తులను వాడబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్వామి,స్వర్ణలత, మౌనిక, స్వరూప ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని మల్లన్నపేట యువతి ఆత్మహత్య

**గొల్లపల్లి మే 31 (ప్రజా మంటలు):** గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామానికి చెందిన గుండు జమున –రాజన్న దంపతుల కూతురైన కావ్య (20 )అనే యువతి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకొన్నట్లు



పోలీసులు తెలిపారు. ఎస్సై పసుల దత్తాద్రి కథనం మేరకు మృతురాలు డిగ్రీ పూర్తి చేసి, ఇంటి వద్దనే ఉంటుంది గత సంవత్సరం నుంచి నరాల వ్యాధితో బాధపడుతుందని, జబ్బు నయం కోసం తల్లిదండ్రులు లక్షలు వెచ్చించి, పలు ఆస్పత్రుల్లో చేర్పించి వైద్య చికిత్సలు చేయించారు. అయినప్పటికీ జబ్బు నయం కాకపోగా మరింత ముదరడంతో పాటు తల్లిదండ్రులు కష్టార్జితం వృథా అవుతుందని తీవ్ర మనోవేదన చెంది, జీవితం మీద విరక్తి చెంది, తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు గ్రామంలో జరుగుతున్న రేణుక ఎల్లమ్మ పట్నాల కార్యక్రమానికి తరలి వెళ్లిన సమయం చూసి, ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఎదిగిన కూతురు కల్లేదుటే కాటికి వెళ్లడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు మృతురాలి తండ్రి రాజన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై దత్తాద్రి పేర్కొన్నారు

## పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవం

**కోరుట్ల (రూరల్) మే 31(ప్రజా మంటలు) :** కోరుట్ల మండలం లోని యూసుఫ్ నగర్ లో పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోరుట్ల మండల ఎమ్మార్వో రాజేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని కులాల వారికి సమాన హక్కులు కల్పించినది.కావున ప్రజలంతా ఐక్యంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సురేష్ గౌడ్, స్థానిక సర్పంచి తుకారం, ఉప సర్పంచి రాజం, అంబేద్కర్ సంఘ నాయకులు ప్రశాంత్ గోపు,పెంట పార్టీ సాయబు, పురుషోత్తం, సుదీర్, కళ్యాణ్, అచ్చ యశోద,గంగారాం, నర్సయ్య, అంజయ్య, లక్ పతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక మున్సిపల్ తీర్మానాలపై హనుమండ్ల జయశ్రీ 35వార్డు కౌన్సిలర్ కలెక్టర్‌కు ఫిర్యాదు

**జగిత్యాల మే 31 (ప్రజామంటలు):** జగిత్యాల మున్సిపల్ సాదారణ సమావేశం ఏర్పాటు చేసారు. ప్రస్తుతం ఎజెండాలో పొందుపర్చిన అంశాలలో అవకతవకలు, ప్రజా ధన దుర్వినియోగ కార్యక్రమాలు ఉన్నాయని కలెక్టర్ కు, సిడిఎంఏ దృష్టికి దరఖాస్తు ద్వారా తెలియజేసిన 35వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ.

**అందులో పేర్కొన్న ముఖ్య విషయాలు :**

గతంలో సానీటేషన్ విభాగానికి సంబంధించి డీజిల్ లో అక్రమాల పై ఉన్నతాధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్ళగా ఇప్పటివరకు అందులో కొంత ఆక్రమాలు తగ్గినవి. కాని, కొత్త అక్రమాలకు తెరలేపి ఉన్నతాధికారుల ఆమోదం లేకుండానే సానిటేషన్ లేబర్ల నియామకం మరియు ట్రాక్టర్ డ్రైవర్లకు జీతాలు పెంచాలని తీర్మాణం చేస్తున్నారు. అంశం నెం 27,28 వాహనాల సర్వీసింగ్ పేరు మీద 5 వాహనాలకు రూ. 1,13,534 ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు. హరితహారం పేరుమీద ఒక రిటైర్డు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (ఎఫ్ఎస్ఒ) ని రూ. 40,000 జీతం ఇస్తూ తీర్మాణం



కొరకు అంశం నెం. 31 లో పొందుపర్చారు. ఈ అంశం కౌన్సిల్ దృష్టికి తీసుకు వెళ్ళగా వారి స్థానంలో ఇద్దరు క్రొత్త కోఆర్డినేటర్ లనుతీసుకొనుటకు కౌన్సిలర్లు అందరు ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది.

వార్డులకు అమౌంట్ కేటాయించడం లేదు ఎం.ఎల్.ఏ. ని ఈ పని గురించి అడిగితే పెట్టండి అని చెప్పిన ఛైర్మన్ పెట్టకుండా మా ప్రజలను మమ్మల్ని అవమాన పరుస్తున్నారు. మా వార్డులో అంగని వాడి సెంటర్ ను కావాలని అధికారులతో చెప్పి సెంటర్ కు కావలసిన జనాభా ఉండగా కూడా వేరే వార్డు కు మార్చుకోవటం జరుగుతుంది దీనిపై వివరణ కోరితే సంబంధిత పి.డి నిర్లక్ష్య దోరణితో సమాదానం ఇవ్వటం జరిగింది. జెఐఒ పోల్స్ ప్రతి వార్డు లో వేయడం జరుగుతోంది పోల్స్ వేసే సందర్భంలో మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకుండా వేయడం వల్ల ఇరుకైన సందులలో ప్రజలకూ చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్న దృశ్య కౌన్సిల్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది.

## ఫేస్బుక్ పోస్టుకు మిత్రుల స్పందన

# పేద కుటుంబాలకు రూ.1.30.లక్షలు సాయం

(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి మే 31 (ప్రజా అమంతలు):** ఓ కుటుంబం వృద్ధాప్యంతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా, మరొకరు రోడ్డు ప్రమాదానికి గురై వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతుండగా, ఓ సామాజిక సేవకుడు వీరి కోసం పెట్టిన ఓ ఫేస్ బుక్ పోస్టుకు స్పందించిన మిత్రులు రూ. 1.30 లక్షలు సాయం అందించి మానవత్వం చాటుకున్నారు.

ధర్మపురి మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ కాలానికి చెందిన వేముల శంకర్ కు భార్య ముగ్గురు పిల్లలుండగా , టీ కొట్టు నడుపుతూ కుటుంబాన్ని పోషించేవాడు. ఏడాది క్రితం రోడ్డు ప్రమాదం కాగా కుడిపాదం నుజ్జు నుజ్జు అయింది. ఏడాది క్రితం శస్త్ర చికిత్స నిర్వహించగా , గత నెల మరోసారి నిర్వహించారు. వాటికోసం టీ కొట్టు విక్రయించాడు. ప్రస్తుతం కుటుంబ పోష ణతో పాటు మందులు కొనడంలో ఇబ్బందులు పడుతున్నాడు.

మరొకరు, ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన కలకోట మల్లేష్, భాగ్య వృద్ధ దంపతులకు సంతానం లేకపోవడంతో ఇద్దరే కలిసి ఉంటారు. పేదరికం, సొంత ఇల్లు లేకపోవడంతో పాటు భాగ్య గత కొన్ని సంవత్సరాలనుండి హై షుగర్ తో ఇబ్బంది పడుతుంది. ఆసరా పెన్షన్ కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో మందులు కొనడం మరింత భారంగా మారింది. వీరి ఇరువురి కుటుంబాల సమస్యలను తెలుసుకున్న సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి వీరి కుటుంబ పోషణ ఖర్చులతో పాటు మందుల



కొనుగోలు కోసం సాయం అందించాలని మే 4 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేశాడు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు ఇతర దాతలు శంకర్ భార్య ఖాతాకు రూ. 1.30 లక్షలు విరాళాలు అందించారు. దాతలు అందించిన విరాళాలను రమేష్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవితేజ చేతుల మీదుగా ఒక్కో కుటుంబానికి రూ. 65 వేలు చొప్పున పంపిణీ చేయించాడు.

అలాగే జగిత్యాలకు చెందిన హోప్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు స్పందించి వృద్ధ దంపతులకు ప్రతినెల కిరాణా సామాగ్రి పంపిణీ చేయడానికి ముందుకు వచ్చి ఈ నెల సామాగ్రిని పంపిణీ చేశారు.

# కరీంనగర్‌లో వేడి అందుకుంటున్న రాజకీయాలు

**బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతల రాజకీయ హావిడి**

**ఎవరికి వారు పోటీ చేసే స్థానాలపై గురి**

**కరీంనగర్,మే31 (ప్రజామంటలు):** రాష్ట్ర, కేంద్ర రాజకీ యాలు వేగంగా మారుతుండడంతో జిల్లాలో కూడా రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ఆరు నెలల గగడువు, పార్లమెంట్ ఎన్ని కలకు మరో ఏడాది గడువున్నది. దీంతో జాతీయ, రాష్ట్ర స్థాయి నేతల్లో రాజకీయహడావిడి కనిపిస్తోంది. అటు అసెంబ్లీకి ఇటు పార్లమెంట్‌కు పోటీ చేయాల నుకుంటున్నవారు తమ క్రియాశీల రాజకీయాలకు అప్పుడే శ్రీకారం చుడుతున్నారు. అధికార, విపక్షాలు వివిధ సంస్థలతో రెండు, మూడేసి సర్వేలు చేయించు కుంటున్నాయి. అధికార పార్టీ వాటికి అదనంగా రాష్ట్ర పోలీస్ యంత్రాంగంతో కూడా పరిశీలన జరిపించుకుంటున్నదని తెలుస్తున్నది. అసెంబ్లీ ఎన్నికలకంటే జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలపై నేతలు దృష్టి పెడుతుండడం ఆసక్తికరంగా మారింది. కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన రాష్ట్ర రాజకీయాలపై ఆసక్తి చూపిస్తూ తన నేతృత్వంలోనే అసెంబ్లీ ఎన్నికలకు పోనున్న తరుణంలో శాసనసభకే పోటీ చేయాలని భావిస్తున్నారని తెలిసింది. అందుకు కరీంనగర్, వేములవాడ, హుస్నాబాద్, ఎల్‌బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల దృష్టి పెట్టారని ప్రచారం జరుగు తున్నది. ఆయన పార్లమెంట్‌కే పోటీ చేస్తారని కూడా అంతే బలంగా ప్రచారంలో ఉన్నది. అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి టికెట్ అడగడానికి పెద్దగా ఎవరు పోటీ పడకున్నా పార్లమెంట్ స్థానంలో మాత్రం ఆయనకు సొంత పార్టీలో గట్టి పోటీనే ఉండే అవకాశం ఉన్నది. పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత హిమాచల్‌ప్రదేశ్ ఇన్‌చార్జి పి. మురళీధర్‌రావు ఇక్కడ నుంచి టికెట్ ఆశిస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. ఆయన గత ఎన్నికల్లోనే పోటీ చేస్తారని భావించినా అది కార్యరూపం దాల్చలేదు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయన ఇక్కడ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. ఆయన ఈ మధ్య తరచుగా జిల్లాలో పర్యటిస్తూ వివిధ వర్గాల వారితో భేటీ అవుతుండడం కూడా రాజకీయ ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. ఆయన కరీం నగర్‌లో మకాం పెట్టి క్రియాశీల రాజకీయా లకు శ్రీకారం చుడతారని ప్రచారం




జరుగుతున్నది. బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి పొల్సాని సుగుణాకర్‌రావు కూడా కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయాలని లక్ష్యంగా పెట్టుకు న్నారు. పార్టీ జిల్లా కార్యదర్శిగా, అధ్యక్షుడిగా, రాష్ట్రంలో వివిధ హోదాల్లో పార్టీకి సేవలందించిన ఆయన కూడా నియోజకవర్గంలో, జిల్లాలో విస్తృత సంబంధాలు కలిగి ఉన్నారు. తను కూడా ఈసారి ఎట్టి పరిస్థితు ల్లోనూ టికెట్ తెచ్చుకొని పోటీలో ఉండాలని భావిస్తూ వివిధ రాజకీయ కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవా కార్యక్ర మాలు చేపడుతూ అటు పార్టీని, ఇటు తన వ్యక్తిగత సంబంధాలను కొనసాగిస్తున్నారు. ప్రయత్నాలు ముమ్మరం చేశారు. బీజేపీ నుంచి ముగ్గురు పార్లమెంట్ టికెట్ రేసులో ఉండగా అధికార పార్టీ టీఆర్ఎస్ పార్టీలో కూడా ఆ దిశగా చర్చ జరుగుతున్నది. గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన బి వినోద్‌కుమార్ ప్రస్తుతం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా ఉన్నారు. ఆయన పార్టీ జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో కీలక భూమిక నిర్వహిస్తున్నారు. కేసీఆర్‌కు రాజకీయ అండగా ఉంటూ వస్తున్న ఆయన పార్లమెంట్‌కు పోటీ చేసే అవకాశం ఉంది. రానున్న పార్లమెంట్ ఎన్నికల తెరపైకి ఆయన పేరు ప్రబలంగా వస్తున్నది. ఇటీవల పలు సందర్భాల్లో కెటిఆర్ ఇదే విషయాన్ని బలంగా ప్రకటించారు. ఆయన కరీంనగర్ నుంచి పోటీ చేయడం ఖాయమని చెబుతున్నారు. ఇంతకాలం ఇటీవల పార్టీలో చేరిన కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, చల్మెడ మెడికల్ కళాశాల యజమాని చల్మెడ లక్ష్మీ నరసింహా రావు పార్లమెంట్‌కు టీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలుస్తారని అనుకున్నారు. ఒకవేళ ఆయనను అసెంబ్లీ బరిలో నిలిపితే ప్రస్తుత మంత్రి గంగుల కమలాకర్‌ను పార్లమెంట్‌కు పోటీ చేయించవచ్చని ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు వినోద్‌కుమార్ పోటీ చేయడం ఖాయమని అందరు భావిస్తున్నారు. కమలాకర్ కరీంనగర్ అసెంబ్లీ స్థానం నుంచే పోటీ చేస్తారని, లక్ష్మీనరసింహారావుకు ఎమ్మెల్సీ అవకాశం ఇస్తారని ప్రచారం జరుగుతున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ అసెంబ్లీ పోటీ చేసినా, పార్లమెంట్‌కు పోటీ చేసినా ఆయనకు గట్టి పోటీ ఇచ్చే అభ్యర్థినే రంగంలో ఉంచాలని టీఆర్ఎస్ అధినాయకత్వం భావిస్తున్నది. అందుకు దీటైన అభ్యర్థులే పోటీలో ఉంటారని పార్టీవర్గాలు అంటు న్నాయి.

కాంగ్రెస్ నుంచి ఇప్పటివరకైతే మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పేరు మాత్రమే తెరపైకి వచ్చింది. ఆయన ఇప్పటికే నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలు పర్యటిస్తూ కాంగ్రెస్ వరంగల్ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు.క్షేత్రస్థాయిలోకి అన్ని పార్టీలుబండి సంజయ్ కుమార్ ఇప్పటికే కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు, జిల్లా కార్యవర్గాలతో సమావేశాలు నిర్వహించారు. నియోజకవర్గాల్లో పార్టీ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లేందుకు స్థానిక నాయకత్వాలకు ఆదేశాలిచ్చి ఆ దిశగా కదిలిస్తున్నారు. టీఆర్ఎస్ పార్టీ అధికారిక కార్యక్రమాలతో నిత్యం ప్రజల్లోనే ఉంటున్నది.

# బిజెపి ఎంత గింజుకున్నా లాభం లేదు

**తెలంగాణలో ఆ పార్టీకి స్థానం లేనట్లే**

**బిఆర్ఎస్‌తో ఆ పార్టీ బంధం తెల్సిపోయింది**

**కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**జగిత్యాల,మే31 (ప్రజామంటలు):** కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణపై కేంద్రం ఎంత ఫోకస్ పెట్టినా రాష్ట్రంలో బీజేపీ బలపడే అవకాశం తక్కువేనని అన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవిత మీద ఆరోపణలు ఉన్నట్లు సీబీఐ అవ లంబించే మెతక ధోరణి చూస్తుంటే బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఉండే సాన్నిహిత్యం ఎంటో అర్థం అవుతుం దన్నారు. ఈ కేసులో అనేకులు అరెస్ట్ అయినా కవితను మాత్రమే అరెస్ట్ చేయకుండా ఎందుకు ఉపేక్షించారో అర్థం చేసుకోవాలన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు అనడం కాదని స్వయంగా బీజేపీ నాయకులే అంటున్నారని జీవన్ రెడ్డి తెలిపారు. అటు పోయి ఇటు



పోయి లిక్కర్ స్కామ్ కేసు మనీష్ సిసోడియా మెడకు చుట్టుకుందని చెప్పారు. కవిత జైలుకు పోతుందని అప్పట్లో బీజేపి అగ్రనేతలు తెగ మాట్లాడారని కానీ ఇప్పుడు ఆ ఊసే లేకుండా పోయిం దని జీవన్ రెడ్డి చెప్పుకొచ్చారు. జగిత్యాల మాస్టర్ ప్లాన్ కు సంబంధించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జీవో 238 తయారు చేసింది మీరే కదా అని ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి నిలదీశారు. ప్రభావిత గ్రామాల ప్రజలు ప్రభుత్వంపై ఒత్తిడి తెవడంతో తలొగ్గి మాస్టర్ ఎలాన్ రద్దు చేశారని ఆరోపించారు. మంచి జరిగితే క్రెడిట్ ఎమ్మెల్యేకు, చెడు జరిగితే అధికారుల మీద నెట్టడం సరికాదన్నారు. ప్రభుత్వం జీవోను ఉపసంహరించుకోవడంతో కొంతవరకు ఉపసమనం కలిగిందని జీవన్ రెడ్డి చెప్పారు. గత నాలుగున్నర సంత్సరాల నుంచి ఒక్క ప్రభుత్వ ప్లేసెస్ లో తప్ప యావర్ రోడ్ వెడల్పు చేయలేదన్నారు. పబ్లిక్ ప్లేసెస్ ఉన్న వాటి గురించి మీరేం చర్యలు తీసుకున్నారో శ్వేత పత్రం రీలిజ్ చేయాలంటూ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.



# బ్రో మూవీలో స్పెషల్ సాంగ్

టాలీవుడ్‌లో ఇప్పుడున్న స్టార్ హీరోల్లో ఎక్కువ మంది మెగా ఫ్యామిలీకి చెందిన వారే అన్న విషయం తెలిసిందే. అందుకే ఈ కుటుంబం నుంచి వచ్చిన హీరోలు మల్టీస్టారర్ మూవీలు చేయాలని ఫ్యాన్స్ ఎప్పటి నుంచో కోరుకుంటోన్నారు. వాళ్ల ఆశలను నిజం చేస్తూ ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్.. సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ కలిసి 'బ్రో అనే సినిమాను చేస్తోన్నారు. తమిళంలో సూపర్ డూపర్ హిట్ అయిన 'వినోదయ సీతమ్'కు ఇది రీమేక్‌గా తెరకెక్కుతోంది. ఈ సినిమాను ప్రముఖ నటుడు, దర్శకుడు సముద్రఖని ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తోన్నారు. క్రేజీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న 'బ్రో మూవీలో మెగా హీరోలు కలిసి చేస్తున్నారని తెలిసినప్పటి నుంచే దీనిపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. అందుకు తగ్గట్లుగానే ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా, శరవేగంగా తీస్తున్నారు. ఇలా ఇప్పటికే దీనికి సంబంధించిన చాలా వరకూ షూటింగ్‌ను కూడా పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు ఓ కీలకమైన షెడ్యూల్‌ను జరుపుతున్నారు. ఇందులో పవన్ కల్యాణ్, సాయి ధరమ్ తేజ్ కూడా పాల్గొంటున్నారు. ఇందులోనే ఓ స్పెషల్ సాంగ్‌ను సైతం షూట్ చేయబోతున్నారని తాజాగా తెలిసింది. వపన్ కల్యాణ్ – సాయి ధరమ్ తేజ్ కలిసి నటిస్తోన్న 'బ్రో మూవీలో స్పెషల్ సాంగ్ హైలైట్‌గా ఉండబోతుందని ఇప్పటికే ఓ న్యూస్ లీకైంది. తాజా సమాచారం ప్రకారం.. గతంలో వచ్చిన 'గుడుంబా శంకర్' మూవీలోని 'కిల్లి కిల్లి కిల్లి నమిలాక బాగున్నదే నాగమల్లి' అనే సాంగ్‌కు ఇది రీమిక్స్‌గా వస్తుందట. ఇప్పటికే దీనికి సంబంధించిన ట్యూన్‌ను మ్యూజిక్ డైరెక్టర్ థమన్ రెడీ చేసేశాడని తెలిసింది. ఇందులో దిశా పటానీ లేదా శృతి హాసన్ డ్యాన్స్ చేయబోతున్నారని తెలిసింది. ఈ పాటలో పవన్, తేజ్ ఇద్దరూ అదిరిపోయే స్టెప్పులు వేస్తారని టాక్. మెగా హీరోల కాంబోలో వస్తున్న 'బ్రో చిత్రంలో కేతిక శర్మ, ప్రియా ప్రకాశ్ వారియర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.



# ప్రతి ఫ్రేమ్ రికార్డ్ క్రియేట్ చేసేలా మాస్ స్ట్రైక్ వీడియో

క్లాస్, మాస్ కాదు మహేష్ బాబుది అదో రకం ఊరమాస్ కటౌట్. చూడ్డానికి క్లాస్‌గా, మిల్క్ బాయ్‌లా కనిపించే సూపర్ స్టార్ ఆన్ స్క్రీన్ యాటిట్యూడ్ మాత్రం మాస్‌కే చెమటలు పట్టించేలా ఉంటుంది. ఒక్కడు, పోకిరి, సినిమాల్లో మహేష్ బాబు చేసిన మాస్ జాతర ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసింది. అయితే ఈ మధ్యే మహేష్ బాబు కాస్త రూట్ మార్చేశాడు. సోషల్ మెసేజ్ ఓరియెంటేడ్ సినిమాలు చేస్తూ వచ్చాడు. అందుకే ఘట్టమనేని అభిమానులు ఒక్కడు, పోకిరి లాంటి మహేష్ కావాలంటున్నారు. ఇప్పుడా సమయం రానే వచ్చేసింది. అతడు, ఖలేజా తర్వాత.. మహేష్ బాబుని మరింత పవర్ ఫుల్‌గా చూపించేందుకు రెడీ అయ్యాడు మాటల మాంత్రికుడు. ఎస్ఎస్ఎంబీ 28 వర్కింగ్ టైటిల్‌తో షూటింగ్ జరుపుకుంటున్న సినిమా టైటిల్ అండ్ మాస్ స్ట్రైక్‌ను.. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా.. ఈ రోజు సాయంత్రం 6 గంటల మూడు నిమిషాలకు 'మోసగాళ్లకు మోసగాళ్లు' రీ రిలీజ్ థియేటర్లో.. అభిమానులే అతిథులుగా గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. యూట్యూబ్‌లో 6 గంటల 39 నిమిషాలకు రిలీజ్ చేయనున్నారు. మాస్ స్ట్రైక్ వీడియోని 63 సెకన్లుగా లాక్ చేశారు. ఇప్పటికే మహేష్ బాబు ఫ్యాన్స్ సోషల్ మీడియాను టేకోవర్ చేసేసుకున్నారు. ఈ 63 సెకన్ల వీడియోతో.. ప్రతి ఫ్రేమ్ రికార్డ్ క్రియేట్ చేసేలా అంతా సెటప్ చేసుకున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్స్ తో సోషల్ మీడియాలో టీం '%బావీదీ 28ః% మామూలుగా రచ్చ చేయడం లేదు. తలకు హెడ్ బ్యాండ్, చేతిలో బీడి మహేష్ ఫ్యాన్స్‌ను తెగ టెంప్ట్ చేస్తోంది. వన్స్ మాస్ స్ట్రైక్ వీడియో సోషల్ మీడియాలో పడితే చాలు లైక్స్, వ్యూస్‌తో రికార్డులు లేస్తాయ్ అని అంటున్నారు ఫ్యాన్స్.

# కొన్ని సన్నివేశాలు చాలా తీవ్రమైన ప్రభావాన్ని చూపాయి

తెలుగు సినిమా ఇండస్ట్రీలో నటుడిగా ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నటువంటి సీనియర్ నటుడు వెంకటేష్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. అయితే ఈయన ప్రస్తుతం సినిమాలు మాత్రమే కాకుండా వెబ్ సిరీస్లలో కూడా నటిస్తూ ఎంతో బిజీగా ఉన్న విషయం మనకు తెలిసిందే. ఇలా సినిమాలు వెబ్ సిరీస్‌లలో నటిస్తూ ఎంతో బిజీగా గడుపు తున్నటువంటి వెంకటేష్ తాజాగా అహింస సినిమా ప్రమోషన్ కార్యక్రమాలలో పాల్గొన్నారు. దగ్గుబాటి అభిరామ్ హీరోగా ఇండస్ట్రీకి పరిచయమవుతూ అహింస సినిమా ద్వారా ప్రేక్షకుల ముందు రాబోతున్న విషయం మనకు తెలిసిందే. ఈ సినిమా జూన్ రెండవ తేదీ విడుదల కానున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున సినిమా ప్రమోషన్ కార్యక్రమాలనీ నిర్వహిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలలో భాగంగా చిత్ర బృందం నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో వెంకటేష్ పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఈయనకు రానా నాయుడు వెబ్ సిరీస్ గురించి ఎన్నో ప్రశ్నలు ఎదురయ్యాయి. ముఖ్యంగా ఈ వెబ్ సిరీస్ లో బోల్డ్ సీన్స్ గురించి విలేకరులు వెంకటేష్ ను ప్రశ్నించారు. అయితే మొదటిసారి రానా నాయుడు వెబ్ సిరీస్ లోని బోల్డ్ సన్నివేశాల గురించి వెంకటేష్ స్పందించారు. ఈ సందర్భంగా ఈ వెబ్ సిరీస్ గురించి వెంకటేష్ మాట్లాడుతూ... రానా నాయుడు వెబ్ సిరీస్ లో ఉన్నటువంటి బోల్డ్ సన్నివేశాల గురించి ఆలోచిస్తూ కూర్చోవడం కంటే ముందుకు వెళ్లడం ఎంతో మంచిదని తెలిపారు. ఈ సిరీస్ కు చాలా మంచి రెస్పాన్స్ వస్తుందని వెంకటేష్ వెల్లడించారు. ఇక ఫస్ట్ సీజన్లో ఈ సిరీస్ లో కొన్ని సన్నివేశాలు అందరిపై చాలా తీవ్రమైన ప్రభావాన్ని చూపించాయన్నమాట వాస్తవమేనని తెలియజేశారు. కానీ తరువాత సీజన్లో ఇలాంటి సన్నివేశాలు ఉండవని తరువాత సీజన్ అందరికీ నచ్చేలాగే ఉంటుంది అంటూ ఈ సందర్భంగా రానా నాయుడు సిరీస్ గురించి వెంకటేష్ చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.






# నువ్వు కూడా అందరిలా తయారయ్యి...

తెలుగు సినీ ఇండస్ట్రీలో ఒకప్పుడు హీరోయిన్ గా ఇంత పేరు తెచ్చుకుంది వితికా షేరు. ఇక ఈమె హీరో వరుణ్ సందేశ్ భార్య. వితికా అప్పట్లో తెలుగులో పలు సినిమాలలో చేయగా అంతగా సక్సెస్ కాలేకపోయింది. ఏదో చిన్ననటిగా మాత్రమే పేరు సంపాదించుకుంది. అంతేకాకుండా ప్రేక్షకులకు కూడా అంతగా కనెక్ట్ అవ్వలేదు. ఎప్పుడైతే బిగ్ బాస్ 3 లో తన భర్తతో పాటు తను కూడా పాల్గొందో అప్పటినుంచి తెలుగు ప్రేక్షకులతో మంచి పరిచయం పెంచుకుంది. ఇక సోషల్ మీడియాలో కూడా బాగా యాక్టివ్ గా మారి ప్రతిరోజు తన ఫోటోలతో, వీడియోలతో బాగా రచ్చ చేస్తుంది. ఒకప్పుడు కాస్త బొద్దుగా ఉన్న వితికా ఈ మధ్య బాగా వర్కౌట్ చేస్తూ మంచి ఫిజిక్ ను సంపాదించుకుంది. తను జిమ్ లో ఉన్న ఫోటోలను, వీడియో క్లిప్ లను కూడా బాగా షేర్ చేస్తూ ఉంటుంది. ఇక ఈమెకు నిహారిక కొణిదెల కూడా బాగా పరిచయం కావడంతో ఆమెతో కలిసి ఈమె కూడా బాగా సందడి చేస్తుంది.

# టాలీవుడ్ లో మరిన్ని అవకాశాలు దక్కేనా?









మన టాలీవుడ్ లో గ్లోబల్ స్టార్స్ చాలా మంది ఉన్నారు. దాదాపు హీరోలందరూ తమను తాము పాన్ ఇండియా స్టార్స్‌గా ప్రూవ్ చేసుకుంటున్నారు. ఇతర ఇండస్ట్రీల్లోనూ అవకాశాలు చేజిక్కించుకుంటున్నారు. కానీ హీరోయిన్ల కొరత మాత్రం ఉంటోంది. అందుకే బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్లను తీసుకోవాల్సి వస్తోంది. హీరోయిన్ల కొరత ఒక కారణం అయితే మన సినిమాలకు వేరే ఇండస్ట్రీలో మార్కెట్ చేసుకోవడానికి కూడా ఆ హీరోయిన్లను తీసుకోవాల్సి వస్తోంది. ఈ క్రమంలోనే అలియాభట్ తెలుగులో అడుగుపెట్టింది. జాన్వీ కపూర్ కూడా తెలుగులో హీరోయిన్ గా అడుగుపెట్టింది. అలియా సూపర్ హిట్ కొట్టింది. జాన్వీ కూడా హిట్ కొట్టే ఛాన్సులు బాగానే కనపడుతున్నాయి. దీంతో అందరిచూపు ఆదిపురుష్ బ్యూటీ కృతిసనన్ పై పడింది. కృతికి ఇది తెలుగు సినిమా కాదు. మహేష్ నేనొక్కడినే సినిమాలో నటించింది. కానీ ఆ మూవీ హిట్ కాకపోవడంతో బాలీవుడ్ కి చెక్కేసింది. అక్కడ సూపర్ హిట్ అయ్యింది. అందుకే మళ్లీ చానాళ్ల తర్వాత ఆదిపురుష్ తో తెలుగు ప్రజల ముందుకు వస్తోంది. అయితే ఈ మూవీతో కృతి ఎంత వరకు ఆకట్టుకుంటుందో అనే ఆసక్తి మొదలైంది. ముఖ్యంగా ఆమె సీత పాత్రలో నటిస్తుండటంతో.. ఈ పేరు అయినా ఆమెకు లక్ తెచ్చిపెడుతుందా అనే చర్చ మొదలైంది. అలియా ఆర్ఆర్ఆర్ లో సీత పాత్రలో నటించి హిట్ కొట్టింది. మృణాల్ కూడా బాలీవుడ్ బ్యూటీ నే ఆమె కూడా తెలుగులో ఫస్ట్ మూవీలో సీత పాత్రలోనే కనిపించింది. ఆమెకు కూడా హిట్ పడింది. ఇక ఈ జాబితాలో ఉంది కృతినే. ఆ హీరోయిన్లు జస్ట్ సీత పేరున్న పాత్రల్ను మాత్రమే చేశారు. కానీ కృతి ఏకంగా సీతమ్మ తల్లి పాత్రలో నటిస్తోంది. మరి ఆ పాత్రలో నటంచి హిట్ కొట్టి టాలీవుడ్ లో మరిన్ని అవకాశాలు దక్కించుకుంటుందో లేదో చూడాలి. ఇక ఆదిపురుష్ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 16వ తేదీన విడుదల కానుంది. ప్రభాస్ రాముడిగా రావణాసురుడిగా సైఫ్ అలీఖాన్ నటిస్తున్నారు.



# కమల్ 150 కోట్ల రెమ్యూనరేషన్

న్ ఇండియా స్టార్ ప్రభాస్ చేస్తున్న సినిమాల్లో "ప్రాజెక్ట్ కే" ఒకటి.. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా అప్డేట్ కోసం డార్లింగ్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ప్రజెంట్ శరవేగంగా షూటింగ్ జరుగుతున్న ఈ సినిమా ఇప్పటికే 75 శాతానికి పైగానే షూట్ పూర్తి చేసుకుంది. ఇప్పటికే పలు క్రేజీ పోస్టర్స్ తో పాటుగా ఇంట్రెస్టింగ్ మేకింగ్ వీడియోస్ కూడా రిలీజ్ చేసి ఈ సినిమాపై హైప్ పెంచేశారు.. అలాగే ఒక వైపు షూట్ పూర్తి చేసుకుంటూనే మరో వైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా ఏకకాలం లోనే పూర్తి చేస్తున్నారు.. ఇలా నాగ్ అశ్విన్ ఒక పర్ఫెక్ట్ ప్లాన్ తో ప్రేక్షకుల ముందుకు ఈ సినిమాను తీసుకు రావాలని కష్ట పడుతున్నారు. మిగిలిన బ్యాలెన్స్ షూట్ కూడా మరికొన్ని వారాల్లో పూర్తి చేసి అక్టోబర్ తర్వాత నుండి ప్రమోషన్స్ స్టార్ట్ చేయాలని మేకర్స్ ప్లాన్.. వచ్చే ఏడాది జనవరి లోనే ఈ సినిమా రిలీజ్ ఉండడంతో అప్పటికే హైప్ క్రియేట్ అయ్యేలా చేసేందుకు కూడా కసరత్తులు చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో దీపికా పదుకొనే, బిగ్ బి వంటి స్టార్స్ భాగం అయిన విషయం విదితమే. ఇక నిన్నటి నుండి ఈ సినిమాలో ఒక నెగిటివ్ రోల్ ఉందని దాని కోసం నాగ్ అశ్విన్ కమల్ హాసన్ ను ఒప్పించారని తెగ వార్తలు వైరల్ అవుతున్నాయి.. మరి ఈ రోల్ కోసం ప్రభాస్ కంటే కమల్ భారీ పారితోషికం అంటే ఏకంగా 150 కోట్లు అడిగారని టాక్ బయటకు వచ్చింది.. కానీ ఇందులో ఎంత వాస్తవం అనేది ఇప్పుడు క్లారిటీ వచ్చింది. తాజాగా వినిపిస్తున్న వార్తల ప్రకారం ఇవన్నీ రూమర్స్ అని తెలుస్తుంది.. కమల్ హాసన్ ఒకవేళ ఈ సినిమాలో ఉన్న కూడా అంత డిమాండ్ చేసే అవకాశం లేదని అంటున్నారు. దీంతో ఈ రూమర్స్ అన్ని అవాస్తవం అని తేలిపోయింది.. ఇక వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమాను రిలీజ్ చేయబోతుండగా.. ఈ సినిమాను అశ్వనీదత్ 500 కోట్ల బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. సంతోష్ నారాయణ్ సంగీతం అందిస్తున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR: CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com